RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 216 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శుక్రవారం, ఫిబ్రవరి,20, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/-
MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 216 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Friday, February,20, 2026 | PAGES : 8 RS : 4 /-




## స్వదేశంలో ట్రంప్ పట్ల
# తీవ్ర వ్యతిరేకత
### తాజా సర్వే వెల్లడి

న్యూయార్క్: అమెరికా 48వ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బాధ్యతలు చేపట్టిన ఏడాది కాలంలోనే ఆయన రేటింగ్ అత్యంత దారుణంగా పడిపోయింది. తాజాగా యాహూ/యుగోవ్ నిర్వహించిన సర్వేలో 40 శాతం మంది అమెరికన్లు ట్రంప్‌ను 'అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త అధ్యక్షుడు'గా పేర్కొన్నారు. గతంలో అమెరికా అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన ఎవరికీ ఈ స్థాయిలో వ్యతిరేకత ఎదురుకాలేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కేవలం 12 శాతం మంది మాత్రమే ట్రంప్‌ను 'అద్భుతమైన అధ్యక్షుడు' గా భావిస్తుండగా..
53% మంది ఆయనను 'విఫల అధ్యక్షు డు' గా ముద్ర వేశారు. ట్రంప్ ఆమోదం రేటింగ్ 39 శాతానికి పడిపోగా.. వ్యతిరేకత 58 శాతానికి పెరిగింది. ముఖ్యంగా వలస వ్యతిరేక విధానాలు, హెచ్-1బీ వీసా నిబంధనల కఠినత, మరియు వాణిజ్య యుద్ధం వంటి నిర్ణయాలపై అమెరికన్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.




## 26 నుంచి తెలంగాణ బడ్జెట్
# సమావేశాలు
### తొలిరోజు వర్నర్ ప్రసంగంతో ప్రారంభం
### 28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

హైదరాబాద్,తెలంగాణ దిశ : తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసన సభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది.
ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్‌లో బ్జడెట్ సమావేశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.



# మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక
### భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది
### ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు.



## కర్రెగుట్టల్లో భారీ
# ఎన్‌కౌంటర్
### ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు

రాయపూర్,ఫిబ్రవరి 19: ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి.



## ప్రజల తెలంగాణ..
## లక్ష్యాన్ని సాధించే దిశగా
# కార్యాచరణ

- సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై సిఎం, మంత్రులకు అభినందన
- తెలంగాణ కాంగ్రెస్ నేతల సమావేశంపై ఎక్స్ వేదికగా ఖర్గే వెల్లడి
- కాంగ్రెస్ అగ్రనేతలతో రెండుగంటలపాటు సిఎం, మంత్రుల భేటీ
- మేడారం జాతర నిర్వించినందుకు మంత్రి సీతక్కకు ప్రత్యేక అభినందనలు


**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 :** సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు. ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీచీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటుపలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.



## ఇరాన్‌పై సైనిక చర్యకు సిద్ధమవుతున్న
# అమెరికా


- విఫలమైన జెనీవా చర్చలే ఉద్రిక్తతలకు కారణం
- మధ్యప్రాచ్యానికి భారీగా తరలుతున్న అమెరికా యుద్ధ నౌకలు, విమానాలు
- అణు కేంద్రాల వద్ద రక్షణను పటిష్ఠం చేసుకుంటున్న ఇరాన్
- అప్రమత్తమైన ఇజ్రాయెల్.. సైన్యాన్ని హై అలర్ట్‌లో ఉంచిన వైనం

న్యూయార్క్: మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇరాన్‌తో అణు ఒప్పందంపై జరిగిన చర్చలు విఫలం కావడంతో, సైనిక చర్యకు దిగేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ వారాంతంలోనే ఇరాన్‌పై దాడులు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల కోసం సైన్యం ఎదురుచూస్తోందని ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే అమెరికా తన వైమానిక, నౌకా దళాలను పెద్ద ఎత్తున మధ్యప్రాచ్యానికి తరలిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత ఆధునిక యుద్ధ విమాన వాహక నౌక 'యూఎస్‌ఎస్ గెరాల్డ్ ఫోర్డ్' ఈ వారాంతంలోగా ఆ ప్రాంతానికి చేరుకోనుంది. దీనికి తోడు యూకే నుంచి యుద్ధ విమానాలు, రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు కూడా ఇరాన్‌కు సమీపంలో మోహరించాయి.




## దూసుకు వస్తున్న
## ఎఐ..అప్రమత్తతే
# ముఖ్యం !

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 :ఎఐ దుష్ఫలితాలను చర్చించడం ద్వారా యువత భవిష్యత్ గురించి ఇప్పుడు ప్రపంచం ఆలోచించాలి. ఎఐతో పెనుముప్పు తప్పదని ప్రఖ్యాత కంపెనీలు, నిపుణులు హెచ్చరిస్తున్న వేళ దీనిపై ప్రధానంగా చర్చించాలి. ఎందుకంటే నిరుద్యోగాన్ఇన ఇది పెంచి పోషించడం ఖాయమని అంటున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా-ఎ.ఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026' సందర్భంగా ప్రధానంగా దుష్ఫలితాలను చర్చించాలి. ఉద్యోగావకాశాలు పోతాయని అంటున్నప్పుడు దాని ప్రభావంతో జరిగే నష్టాన్ని చర్చించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక స్థాయి వ్యవస్థను పూర్తి స్థాయిలో స్వదేశీ పునాదిమీద ఏర్పాటు చేసుకోవడం భవిష్యత్తులో అన్ని విధాల మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, ఎలాంటి ముప్పు ఏర్పడబోతుందో అన్నది ప్రధానంగా ఎఐ సమ్మిట్‌లో చర్చిస్తే మంచిది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆ దిశలో నిపుణులతో కమిటీ వేసి చర్చించి, ఉపద్రవానికి ముందే చర్యలకు పూనుకోవాలి. ఢిల్లీ వేదికగా అట్టహాసంగా నిర్వహిస్తున్న ఎఐ సదస్సులో ఈ మేరకు ప్రకటన రావాల్సి ఉంది. భారత్‌ను గ్లోబల్ సౌత్‌కు సాంకేతిక కేంద్రంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అయితే, ఆ దిశలో తీసుకుంటున్న చర్యలేంటన్నది చర్చకు రావాలి.



## వచ్చే మేలో పార్టీని
# ప్రకటిస్తా

- ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం
- అధికారంలోకి రావడం ఖాయం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారి కంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడిం చారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉం టుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లోఎక్క డి నుంచైనా పోటీ చేయ వచ్చని అన్నారు.వచ్చే ఎన్నికల్లోత నమొదటి ఛాయి స్ సిద్దిపేట అని, రెండోఛాయిస్ బోధ న్ అని పేర్కొ న్నారు. భవిష్య త్తులో తెలంగాణ లో బీజేపీ ఉండదని, ప్రధా న ప్ర తిపక్షంగా తామే అవుతామని కవి త ధీమా వ్యక్తంచేశారు.వచ్చే ఎన్ని కల్లో అధికారంలోకి తామే వస్తామ ని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తా మని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీ సీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్య, నైతికత అవసరం...

## - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19, (తెలంగాణ దిశ) :విలువలతో కూడిన విద్య, నైతికత, దేశ సమగ్రతకు తోడ్పాటును అందిస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గురువారం జీడిమెట్లలో బీడీఎల్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా కేంద్రానికి ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు వాడకం ద్వారా ప్రత్యక్ష అనుభవం, కార్యకలాపాలు మరుగున పడుతున్నాయని అన్నారు. విద్యార్థులకు ప్రత్యక్ష కార్యక్రమాలు అవసరమని గవర్నర్ నొక్కి చెప్పారు. అందమైన ప్రకృతిలో ఈ నిర్మాణాన్ని చేయడం అనేది ప్రకృతి ఇచ్చిన వరమన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో పాటు రెడ్ క్రాస్, ఎన్ సిసి వంటి ఇతర సంస్థలతో కూడా భాగస్వామ్యం చేసుకుంటూ దేశ బలోపేతానికి పాటు పడాలని కోరారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) లాగే, 'విద్యా సామాజిక బాధ్యత' (ఈఎస్ఆర్ ) కూడా ఉండాలని కోరారు. కేవలం మంచి డాక్టర్లు, ఇంజనీర్లను మాత్రమే కాకుండా, బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేయడం ముఖ్యమని చెప్పారు. నేటి తరం పిల్లలు ఎక్కువ సమయం ఫోన్ స్క్రీన్లకే పరిమితమవుతున్నారని, కాబట్టి ప్రాపంచిక జ్ఞానంతో అనుసంధానం చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ముందస్తుగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్య సంస్థలకు సంబందించి కార్యాచరణను ప్రణాళికాబద్ధంగా తయారు చేసుకొని వివిధ కార్యక్రమాలు, చర్చలు, క్రీడలలో విద్యార్థులు పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులే రేపటి యువతగా దేశ అభివృద్ధిలో వనరులుగా మారుతారన్నారు. సామర్థ్యంతో పాటు సహృదయం కలిగి ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. ఈ క్యాంపస్‌ను ఒక గొప్ప శిక్షణ కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ఇది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షించారు. బిడిఎల్ వారి సౌజన్యంతో నిర్మించే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కేంద్రానికి బాడెన్ పావెల్ మెమోరియల్ హాల్ అని పేరు పెట్టాలనుకోవడం ఎంతో హర్షనీయ మన్నారు. తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం. దాన కిషోర్ ఐఏఎస్ మాట్లాడుతూ దేశ సేవలో మనల్ని మనం పునరంకితం చేసుకోవాలని, అందుకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఒక సదావకాశమని అన్నారు. ఇంతకు పూర్వం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో కేవసం 17500 మంది మాత్రమే ఉండేవారని, కాని ఇప్పుడు అదనంగా 36 వేల మంది విద్యార్థులు ఇందులో చేరారని తెలిపారు.

వీరికి మెరుగైన శిక్షణ కార్యక్రమాలు చేపట్టెందు శిక్షణ కేంద్రాన్ని నిర్మించేందుకు బిడిఎల్ వారు ముందుకలు వచ్చి ఆర్థిక చేయుత అందించడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ కేంద్ర నిర్మాణానికి గరిష్టంగా రెండు నుంచి మూడు నెలల్లో పూర్తి చేయాలని, అది పూర్తయిన తర్వాత, మనం కొన్ని క్యాంపులు నిర్వహించాలి, దానికి గౌరవ గవర్నర్ గారు విచ్చేసి ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నారు. జాతీయ సమైక్యత కోసం



మరియు మన విద్యార్థులను పాఠ్యపుస్తకాలు, సోషల్ మీడియాకే పరిమితం చేయకుండా మరింత మెరుగైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు మనల్ని మనం అంకితం చేసుకో వాలన్నారు.

విద్యార్థులంతా ఎంతో గర్వించదగిన భారతీయ భవిష్యత్తు పౌరులుగా ఎదిగి, మన దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇ. నవీన్ నికోలస్ ఐఏఎస్, జాయింట్ సెక్రటరీ బిఎస్ జి డాక్టర్ బి.ఎస్. శర్మ పాల్గొన్నారు. బీడీఎల్ డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ గాయత్రి ప్రసాద్ , జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, ఆర్డీఓ శ్యామ్ ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమారి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



# హిమాలయాల్లో న్యూక్లియర్ డివైస్..



న్యూఢిల్లీ: హిమాలయాల్లోని నందా దేవి కొండల్లో ప్రచ్ఛన్న యుద్ధ కాలం నాటి న్యూక్లియర్ డివైస్ కూరుకుపోయింది. చైనాపై గూఢచర్యం కోసం 1965లో సీఐఏ రహస్యంగా ఓ మిషన్‌ను నిర్వహించింది. దీనిలో భాగంగా ప్లుటోనియం పవర్డ్ జనరేటర్‌ను అమెరికన్, ఇండియన్ పర్వతారోహకులు తీసుకెళ్లారు. అది ప్రమాదవశాత్తూ ఇక్కడ పడిపోయింది. దీని ప్రభావం పర్యావరణంపై పడుతుందనే ఆందోళన దశాబ్దాల నుంచి వ్యక్తమవుతున్నది. జపాన్‌లోని నాగసాకిపై వేసిన అణు బాంబులో ఉన్న పీయూ-239 ఐసోటోప్, అత్యధిక రేడియోధార్మిక ఇంధనం పీయూ-238 ఈ డివైస్‌లో ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ మిషన్‌ను నిర్వహించిన వారిని విస్తృత స్థాయిలో ఇంటర్వ్యూలు చేసినపుడు, అమెరికా, భారత్ ప్రభుత్వాల వద్ద ఉన్న రహస్య పత్రాలను పరిశీలించినపుడు, ఈ డివైస్ గురించి బయటపడింది. ఈ డివైస్‌పై సమాధానం చెప్పాలని భారతీయులు 1970వ దశకం నుంచి ఇప్పటికీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ న్యూక్లియర్ డివైస్ మంచు ప్రవాహంలో కొట్టుకొస్తే, రేడియోధార్మిక పదార్థం గంగా నదిలో కలిస్తే, కోట్లాది మందికి క్యాన్సర్ ముప్పు తప్పదని హిమాలయాల సమీపంలోని గ్రామస్థులు,పర్యావరణవేత్తలు, రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్లుటోనియం అత్యంత విషపూరిత పదార్థం.

# కుష్ఠు నిర్మూలన, మానసిక ఆరోగ్య సేవలపై సమగ్ర సమీక్ష

## - జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక పర్యవేక్షకులు (లెప్రసీ) డాక్టర్ ప్రదీప్త కుమార్ నాయక్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19, (తెలంగాణ దిశ) :కుష్ఠు వ్యాధి నిర్మూలన, మానసిక ఆరోగ్య సేవలు, మానవ హక్కుల పరిరక్షణ అంశాలపై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక పర్యవేక్షకులు (లెప్రసీ) డాక్టర్ ప్రదీప్త కుమార్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జన్మతః మానవ హక్కులతో పుడతాడని, ఆ హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా సేవకుల ముఖ్య బాధ్యతని స్పష్టం చేశారు. ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాలు, కుష్ఠు, మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తుల హక్కులను ప్రత్యేకంగా కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కుష్ఠు వ్యాధి నిర్మూలన చర్యలు, రోగుల పునరావాసం, సామాజిక ముద్ర నివారణ, ఆరోగ్య సేవల విస్తరణ, అవగాహన కార్యక్రమాలపై విపులంగా చర్చించారు. మానసిక ఆరోగ్య అంశంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కౌన్సెలింగ్ సేవలు, అవగాహన శిబిరాలు గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించాలని సూచించారు. విద్యా లోపం, అవగాహన కొరత కారణంగా చాలామంది సేవలను పొందలేకపోతున్నారని, అందుకే ఆరోగ్య సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. అంతర్ శాఖల సమన్వయం అత్యంత ముఖ్యమని, అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తేనే మానవ హక్కుల పరిరక్షణ, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కుష్ఠు బాధితులు, మానసిక ఆరోగ్య సమస్యలతో ఉన్న వ్యక్తులను సమాజంలో భాగస్వాములుగా చేర్చే దిశగా గౌరవప్రదమైన పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ ను కలుసుకుని జిల్లాలో అమలవుతున్న కుష్ఠు నిర్మూలన, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డాక్టర్ సి. ఉమాగౌరీ ఆరోగ్య సేవల అమలు, అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి హరి ప్రియా సహా వివిధ శాఖల అధికారులు పాల్గొని సమిష్టి కృషితో మానవ హక్కుల పరిరక్షణ, కుష్ఠు నిర్మూలన, మానసిక ఆరోగ్య సేవల బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు.

# జెడ్ పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి

## - మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ





ఆత్మకూర్, ఫిబ్రవరి 19, (తెలంగాణ దిశ) :జెడ్ పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ పిలుపు నిచ్చారు గురువారం మహిళా కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా సమావేశం నీలం పద్మ అధ్యక్షతన ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు నెల వారి జిల్లా రివ్యూ మీటింగ్ కు జిల్లా ఇంచార్జీ అల్లూరి కృష్ణవేణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ లను, కౌన్సిలర్లను పెద్ద ఎత్తున గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే జడ్ పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా మహిళా కాంగ్రెస్ పాత్ర చాలా పెద్దదని అందరూకలిసి కట్టుగా పనిచేయాలని గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పథకాలను చేరవేయాలని దిశా నిర్దేశం చేశారు. కమిటీలన్నీ పూర్తి చేయాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. బిజెపి, బిఆర్ఎస్ అరాచకాలను కొట్టాలని పద్మ అన్నారు. ఇందిరా ప్రియదర్శిని సానిటరీ 200 మంది బాలికలకు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షురాలు సుధారాణి, మండల పార్టీ అధ్యక్షురాలు డి. నవ్య, వినోద, భువనగిరి పట్టణ అధ్యక్షురాలు కవిత, మమత భ్రమరాంబ వెంకటమ్మ, అనిత, రజిత ఇంద్రజ. సంధ్య ఉమా కావ్య తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

## - విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19, (తెలంగాణ దిశ) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్, మహాదేవపురం తదితర ప్రాంతాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ శివాజీ మహారాజ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపన కోసం చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని, సమాజంలో న్యాయం, ధర్మం కోసం పోరాడిన మహనీయుడిగా ఆయనను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. శివాజీ మహారాజ్ ఆశయాలను అనుసరిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని యువతకు సూచించారు. ఆయన జీవితం దేశసేవకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు ప్రసాద్, మధుసూదన్, రఘు, సురేందర్, దేవరాజు, గంగారం, ప్రవీణ్, దిలీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, మోట శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 19, (తెలంగాణ దిశ) :కుత్బుల్లాపూర్ 129 డివిజన్ పరిధిలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహిళ కాంగ్రెస్ మేడ్చల్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజలను కలుసుకుని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వాటిని హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై స్పందించిన హనుమంత్ రెడ్డి త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి దశలవారీగా పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ మేడ్చల్ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి, మాజీ డివిజన్ కార్పొరేటర్ పాలకృష్ణ, సంజయ్ గాంధీ నగర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పాస్టర్ ఫెలోషిప్ అసోసియేషన్ 129 డివిజన్ మాజీ అధ్యక్షులు రహమతుల్లా, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, జేమ్స్, యువ నాయకులు గొల్ల జాన్, జిల్లా కార్యదర్శి శోభరాణి, జిల్లా సహాయ కార్యదర్శి సరస్వతి, మహిళా నాయకురాళ్లు అచ్చమ్మ లలిత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఒకే ఒక్క శాతం మంది దగ్గర 40 శాతం సంపద

దేశఆదాయంలో 58%.. ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది. భారత్‌లోని 40శాతం సంపద అంతా ఒకే ఒక్క శాతంమంది సంపన్నుల వద్ద ఉంది. భారత్‌లో ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారు. స్థూల జాతీయాదాయం పెరుగుతున్నప్పటికీ చాలా దేశాల్లో ఆర్థిక అసమానతలు మాత్రం ఆశించిన స్థాయిలో తగ్గడం లేదని తాజా అధ్యయనమొకటి వెల్లడించింది. 2023నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు సగం జనాభా.. ఆదాయ అసమానతలు పెరిగిన దేశాల్లోనే ఉందని పేర్కొంది. 1990తో పోలిస్తే మాత్రం అంతర్జాతీయ జనాభాలో 94శాతం మంది స్థూల జాతీయాదాయం పెరిగిందని తెలిపింది. దేశాల్లో, దేశాల మధ్య అసమానతలను తగ్గించడం ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో (ఎస్‌డీజీ) పదోది. దాన్ని సాధించడంలో ప్రపంచ పురోగతిని గుర్తించేందుకు ఫిన్లాండ్‌లోని ఆల్టో విశ్వవిద్యాలయం సహా పలుఇతర సంస్థలకు చెందిన పరిశోధకులు భారత్, బ్రెజిల్, చైనా తదితర దేశాల్లో ఉమ్మడిగా తాజా అధ్యయనాన్ని నిర్వహించారు. సంబంధిత వివరాలు 'నేచర్ సస్టెయినబిలిటీ' అనేజర్నల్‌లో ప్రచురితమయ్యాయి. అందులోని వివరాల ప్రకారం..2023 నాటికి ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు మంది.. అసమానతలు తగ్గిన దేశాల్లో నివసిస్తున్నారు. – నాలుగింట ఒక వంతు మంది.. 1990తో పోలిస్తే ఆదాయం, అసమానతలు రెండూ గణనీయంగా పెరిగిన ప్రాంతాల్లో ఉన్నారు. ఉత్తర భారత దేశంలో అసమానతలు స్థిరంగా ఉన్నాయి. దక్షిణ భారత రాష్ట్రాల్లో మాత్రం సమ్మిళిత పురోగతి కనిపించింది. ప్రజారోగ్యం, విద్య, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడులు పెరగడం, ఆర్థికాభివృద్ధి అందుకు దోహదపడ్డాయి. బ్రెజిల్‌లో పేద కుటుంబాలకు నగదు బదిలీ పథకాలు అసమానతలను తగ్గించేందుకు ఉపకరిస్తున్నాయి పేదలు మరింత పేదరికంలో కూరుకుపోతున్నారు" అన్న వాదన ఎన్నో ఏళ్లుగా ఉంది. ప్రస్తుతం జపాన్‌ను సైతం అధిగమించి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగినప్పటికీ మన దేశంలో ఆర్థిక అసమానతలు ఏ మాత్రం తగ్గడం లేదు. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంత ఆర్థిక అసమానత భారత్‌లో ఉందని వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026లో పేర్కొన్నారు. ఆ రిపోర్ట్ ప్రకారం.. దేశంలోని 40 శాతం సంపద ఒకే ఒక్క శాతం మంది వద్ద ఉంది. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ 2026 అంచనాలను విశ్లేషకులు లుకాస్ చాన్సెల్, రికార్డో గోమెస్ కరెరా, రోవైదా మోష్రిఫ్, థామస్ పికెట్టి ఎడిట్ చేసి, ప్రచురించారు. ఇటీవలి కాలంలో అసమానతలు తగ్గే సూచనలు కనపడకుండాపోయాయని ఆ రిపోర్టు తెలిపింది. భారత్‌లోని అత్యంత సంపన్న 10% వర్గం సుమారు 65% సంపదను పొందుతోందని నివేదిక తెలిపింది. ఆదాయ అసమానలతు కూడా మామూలుగా లేవు. దేశ ఆదాయంలో 58% ఉన్నత వర్గంలో ఉన్న టాప్ 10% వారికే దక్కుతోంది. కిందిస్థాయిలో ఉన్న50% వర్గం వారికి దేశ ఆదాయంలో కేవలం 15% మాత్రమే దక్కుతోంది. 2014 నుంచి 2024 వరకు దేశంలోని సంపన్న టాప్10% వర్గం, బాటమ్‌లోని 50% వర్గం మధ్య ఆదాయం వ్యత్యాసం స్థిరంగా ఉందని నివేదిక తెలిపింది. అంటే పదేళ్ల క్రితం దేశంలో అసమానతలు ఎలా ఉండేవో ఇప్పుడూ అలానే ఉన్నాయి. భారతదేశంలో సగటు వార్షిక ఆదాయం పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 6,200 యూరోస్, అంటే దాదాపు రూ. 6.49 లక్షలు. సగటు సంపద పర్చేసింగ్ పవర్ పారిటీ ఆధారంగా సుమారు 28000 యూరోస్. మహిళల శ్రమ భాగస్వామ్యం 15.7% మాత్రమే ఉందని, గత దశాబ్దంలో పెరుగుదల లేకపోయిందని నివేదిక తెలిపింది. ఇక మొత్తంగా భారతదేశంలో ఆదాయం, సంపద, లింగ పరమైన అసమానతలు అధికంగా కొనసాగుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక విభేదాలుస్పష్టంగా ఉన్నాయని ఇది సూచించింది. 140 కోట్ల జనాభాలో దాదాపు 100 కోట్ల మంది తమ ఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. మరోవైపు స్థిరమైన ఆదాయంతో స్వేచ్ఛగా ఖర్చు చేయగలిగే వారు కేవలం 13–14 కోట్ల మంది మాత్రమేనని ఈ అధ్యయనం సూచిస్తోంది. అంటే భారత మార్కెట్‌ను అర్థం చేసుకోవాలంటే కేవలంజనాభా పరంగా కాకుండా, ప్రజల ఆదాయ స్థాయిలను, ఖర్చు విధానాలను విశ్లేషించడం అవసరం. భారత్‌లో ఆర్థిక అసమతుల్యత గణనీయంగా ఉంది. నగరాల్లో ఉన్నత, మధ్య తరగతులకు మంచి ఆదాయ వృద్ధి కనిపిస్తున్నా, గ్రామీణప్రాంతాల్లో ఇంకా తక్కువ ఆదాయ స్థాయిలు కొనసాగుతున్నాయి. ఆదాయ వ్యవస్థ మెరుగుపడకపోతే వినియోగదారుల ఖర్చు సామర్థ్యం పెరగదు. దేశంలో చాలా మంది అనిశ్చిత ఉపాధిపై ఆధారపడటంతో, నిర్దిష్ట ఆదాయ స్థాయిని చేరుకోవడం కష్టమవుతోంది. 100 కోట్ల మంది వినియోగదారులు వ్యక్తిగతఖర్చులను గణనీయంగా పరిమితం చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారు. వీరి ఆదాయం ప్రధానంగా ఆహారం, వైద్యం, విద్య వంటి అవసరాలకే సరిపోతోంది. విలాస వస్తువులు, గృహోపకరణాలు, వినోదం, టూరిజం వంటి విభాగాల్లో వీరు పెద్దగా ఖర్చు చేయడం లేదు. ఈ వాస్తవం మార్కెట్ వ్యూహాలపై గణనీయమైన ప్రభావం చూపుతోంది. మధ్యతరగతి, ఉన్నత వర్గాలే లక్ష్యం. భారతమార్కెట్‌ను అనేక కంపెనీలు మధ్యతరగతి, ఉన్నత వర్గాలను లక్ష్యంగా పెట్టుకుని అభివృద్ధి చేశాయి. అయితే, వినియోగ సామర్థ్యం పరంగా చూస్తే, తక్కువ ఆదాయం గల వినియోగదారులు పెద్ద సంఖ్యలో ఉన్నందున, మార్కెట్ వ్యూహాలను పునరాలోచించాల్సిన అవసరం ఉంది. ప్రీమియం ఉత్పత్తులతో పాటు, బడ్జెట్–ఫ్రెండ్లీ ప్రోడక్ట్స్, స్థిరమైన ధరల వ్యూహాలు, ఫైనాన్స్– ఆధారిత వినియోగ మోడల్స్ ద్వారా ఈ వర్గాన్ని ఆకర్షించే మార్గాలను పరిశీలించాలి. భారత మార్కెట్ వృద్ధి కొనసాగాలంటే కేవలం ఉన్నత ఆదాయ వర్గాలను లక్ష్యంగా పెట్టుకోవడం సరిపోదు. తక్కువ ఆదాయ గల వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకుని, వారికి అందుబాటులో ఉండే ఉత్పత్తులు, సేవలు రూపొందించాలి. సరసమైన ధరల్లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి తేవడం, ఈఎంఐ లేదా ఫైనాన్స్ మోడళ్లను ప్రవేశపెట్టడం, గ్రామీణ మార్కెట్లకుచేరువ కావడం ద్వారా వినియోగదారుల స్థాయిని విస్తరించుకోవచ్చు. డిజిటల్ విస్తరణ ద్వారా కూడా ఈ వర్గానికి మార్కెట్‌ను మరింతచేరువ చేయొచ్చు. ఈ మార్గాల్లో వ్యూహాలు అమలు చేస్తే తక్కువ ఆదాయంగల వినియోగదారుల ఖర్చు సామర్థ్యం పెరిగి, భారత ఆర్థికవృద్ధికి కొత్త దిశలో ఉత్సాహం లభించవచ్చు. ఆర్థిక అసమతుల్యతను అధిగమించాలంటే ఉపాధి కల్పన సరైన పరిష్కారంగా పరిగణించాలి. ప్రజల ఆదాయాన్ని పెంచేలా.. ప్రభుత్వ కార్యక్రమాలు.. ఉద్యోగ కల్పన పెంచడం, కార్మిక వేతనాలు పెంచడంతోపాటు, స్థిరమైన ఉపాధి అవకాశాలను పెంచడం, వ్యవసాయాన్ని ఆదాయ వృద్ధి మార్గంగా తీర్చిదిద్దేందుకు ఆధునికీకరణ, గోదాములు, ప్రత్యక్ష మార్కెటింగ్ విధానాలు అవసరం. వినియోగదారుల మార్కెట్ విస్తరణపై దృష్టి పెట్టడం అత్యవసరం. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వృద్ధిని సాధించవచ్చు.

## ఈ పాక్షిక కూల్చివేతల

# అంతర్యమేమిటో...!?

## అనుమతి ఒకటి.. నిర్మాణం మరొకటి..



కాప్రా, ఫిబ్రవరి 19, (తెలంగాణ దిశ) :

**మేము కొట్టినట్టు చేస్తాము, మీరు ఏడ్చినట్టు నటించండి అన్నట్టు ఉంది కాప్రా సర్కిల్ అధికారుల పనితీరు. జమ్మిగడ్డ ఎల్లారెడ్డి గూడ దారిలో తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న షట్టర్లను పాక్షికంగా కూల్చివేయడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. ఈ అక్రమ నిర్మాణం పై ఈనెల 17న తెలంగాణ దిశ దినపత్రికలో "కాప్రాలో అక్రమ షటర్ల నిర్మాణ జోరు.."**



### అధికారులు పట్టించుకోరా..!

క్షేత్రస్థాయిలో దండుకుంటున్న కిందిస్థాయి సిబ్బంది.. శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం విధితమే. ఈమేరకు జమ్మిగడ్డ నుంచి ఎల్లారెడ్డిగూడకు వెళ్లే ప్రధాన దారిలో అక్రమంగా నిర్మిస్తున్న ఆరు షట్టర్ల సముదాయంలో గురువారం కేవలం రెండు గోడలు మాత్రమే కూల్చివేశారు. కాప్రా సర్కిల్ జిహెచ్‌ఎంసి అధికారులు కూల్చివేశారు. ఈ కథనానికి అధికారులు స్పందించి చర్యలు చేపట్టినప్పటికీ సగం మాత్రమే కూల్చివేయడంలో అంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



స్థానికుల ఫిర్యాదుల మేరకు రహదారి పక్కన తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించిన అధికారులు ముందస్తు నోటీసులు జారీ చేశారు. గడువు ముగిసినప్పటికీ నిర్మాణాలు తొలగించకపోవడంతో కూల్చివేత చేపట్టారు. అక్రమ నిర్మాణాల వల్ల రహదారి విస్తరణ పనులకు ఆటంకం కలగడంతో పాటు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా తీసుకున్న అనుమంతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూల్చివేత కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# ఎన్‌ఎఫ్‌సీ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు అండగా ఉంటాం

### - చర్చలతో పరిష్కారానికి మార్గం

### ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్



**కాప్రా, ఫిబ్రవరి 19, (తెలంగాణ దిశ)** :అణు ఇంధన సంస్థ (ఎన్‌ఎఫ్‌సీ)లో పనిచేస్తున్న లేబర్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపారు. అణు ఇంధన సంస్థ (ఎన్‌ఎఫ్‌సీ)లో పనిచేస్తున్న సుమారు 350 మంది కాంట్రాక్ట్ కార్మికులు పెండింగ్ జీతాలు, సంక్షేమ అంశాలపై గురువారం సమ్మెకు దిగారు. కార్మికుల



పిలుపు మేరకు ప్రభాకర్ ఎన్‌ఎఫ్‌సీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్‌ఎఫ్‌సీ ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం కోసం విజ్ఞప్తి చేశారు. ఆయన జోక్యంతో సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఆగిపోయిన జీతాలను వెంటనే చెల్లించడం, ఇతర కార్మిక సంక్షేమ అంశాలపై స్పష్టమైన హామీలు ఇచ్చారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామ్ ప్రదీప్ మునుగంటి, కనుకుల రజినీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దూలపల్లిలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 19, (తెలంగాణ దిశ):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి దూలపల్లి క్రాస్ రోడ్ లోని శ్రీ భైరవ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ భైరవ సహిత వీరాంజనేయ స్వామి, సీతారామచంద్ర స్వామి,




గణపతి స్వామివార్ల విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి (బాబు), సంఘం రెడ్డి, ఉదయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ భైరవ సహిత వీరాంజనేయ స్వామి

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 19, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి దూలపల్లి క్రాస్ రోడ్ లోని శ్రీ భైరవ సహిత వీరాంజనేయ స్వామి ఆలయాన్ని స్థానిక మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ గురువారం దర్శించుకు న్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూ



జలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. భక్తుల సంక్షేమం కోసం ఆలయ కమిటీ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మిదేవేందర్, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, ఉదయ్, సంఘం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి వేడుకలు



**కాప్రా,ఫిబ్రవరి 19,(తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొగల్ పాలనను వ్యతిరేకించి మరాఠ సామ్రాజ్యస్థాపన చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మరాఠ ఆత్మ గౌరవ పోరాటం చేసి మరాఠ సామ్రాజ్యాన్ని విస్తరించిన మహాయోధులు శివాజీ మహారాజ్ గారని, ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆ మహనీయుని చరిత్రను వెలికితీసి ప్ర ప్రథమంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాప్రా సీనియర్ నాయకులు జి. సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, జి. బాలయ్య, బి. రాకేష్, రాంచందర్, జి. రాజు, హరి కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి. అరుణ్ కిరణ్, హరి, మనోజ్ కుమార్,ప్రశాంత్, బి.శ్రీనివాస్, జీవన్ తదితరులు పాల్గొని పూల మాలతో శివాజీ మహారాజ్ కు నివాళులర్పించారు.

# చమురు ట్యాంకర్‌ను సీజ్ చేసిన ఇరాన్

న్యూఢిల్లీ: ఒమన్‌లో భారీ పరిమాణంలో చమురును మోసుకెళ్తున్న ఒక నౌకను ఇరాన్ సీజ్ చేసింది. అందులో భారతీయులతోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు చెందిన 18 మంది సిబ్బంది ఉన్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో శుక్రవారం అర్ధరాత్రి తర్వాత ఈ ఘటన జరిగింది. 60 లక్షల లీటర్ల చమురును అక్రమంగా తరలిస్తున్నారని, అందుకే నౌకలోని నావిగేషన్ వ్యవస్థలన్నింటినీ నిలిపివేశారని ఇరాన్ మీడియా వెల్లడించింది. గల్ఫ్‌లో అక్రమంగా ఇంధనం రవాణా చేస్తోన్న నౌకలను అడ్డుకుంటు న్నట్లు ఇరాన్ ఇప్పటికే పలుమార్లు వెల్లడించింది. చమురు ఎగుమతి చేస్తోన్న దేశాల్లో ఒకటైన ఇరాన్‌లో చమురు ధరలు అతి తక్కువగా ఉంటాయి. అందుకే ఇక్కడినుంచి ఇతర దేశాలకు అక్రమంగా ఎగు మతి చేసి, కొందరు భారీ లాభాలు ఆర్జిస్తున్నారు. ఈ కార్యకలాపాలను ఇరాన్ ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది. కాగా వెనెజువెలా తీరంలో రెండు రోజుల క్రితం అమెరికా ఒక ఆయిల్ ట్యాంకర్‌ను సీజ్ చేసింది. నౌక కెప్టెన్ వెనెజువెలా, ఇరాన్‌ల నుంచి అక్రమంగా చమురు రవాణా చేస్తున్నాడన్న ఆరోపణలతో ఈ నౌకను అగ్రరాజ్యం అడ్డుకుంది. వెనెజువెలా తీరం నుంచి క్యూబాకు బయలుదేరిన ఈ భారీ నౌకను అమెరికా సైనికులు తమ అధీనంలోకి తీసుకున్నారు. హెలికాప్టర్?లో వెళ్లి షిప్‌పై దిగారు. ఆయుధాలతో షిప్ సిబ్బందిని చుట్టుముట్టిన వీడియోను అమెరికా మీడియాకు విడుదల చేసింది. ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో ఇదే అతిపెద్ద ఆయిల్ ట్యాంకర్ డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇకముందు కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతాయని అన్నారు. అది జరిగిన రెండు రోజులకే ఇరాన్ ఈ నౌకను సీజ్ చేసింది. ప్రపంచ చమురు మార్కెట్‌కు జీవనాడిగా ఉన్న హర్మూజ్ జలసంధి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ చమురు అవసరాల్లో 20 శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతోంది. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల బారెళ్ల చమురు వివిధ దేశాలకు వెళ్తుంది. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది.

# ఆరోగ్యానికి చిన్నపరీక్ష!



జెస్టేషనల్ డయాబెటిస్.. మహిళల్లో గర్భధారణ సమయంలో కనిపిస్తుంది. చాలామందిలో ప్రసవం తర్వాత తగ్గిపోతుంది. కానీ, మూడింట ఒకవంతు మంది మహిళలు.. డెలివరీ తర్వాత కూడా షుగర్ వ్యాధితో బాధపడుతున్నారట. ఈ క్రమంలో కాన్పు తర్వాత 'గ్లూకోజ్ టాలరెన్స్ టెస్ట్' చేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ, చాలామంది మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రసవం తర్వాత పిల్లల కోసమే పూర్తి సమయాన్ని కేటాయిస్తూ.. తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు. 'టాలరెన్స్ షుగర్ పరీక్ష'కు చాలామంది మహిళలు విముఖత చూపుతున్నారని తాజా పరిశోధన ఒకటి తేల్చింది. కెనడాకు చెందిన లునెన్‌ఫీల్డ్ – టానెన్‌బామ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేపట్టిన ఈ పరిశోధన వివరాలను 'డయాబెటిస్ కేర్' ప్రచురించింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం.. 'గ్లూకోజ్ టాలరెన్స్' పరీక్ష చేయించుకోవాలంటే.. బాలింతలు రాత్రిపూట ఉపవాసం ఉండి, మరుసటి రోజు ఉదయం పరీక్షకు రావాల్సి ఉంటుంది. శాంపిల్ ఇచ్చిన తర్వాత.. ఆహారం తీసుకొని, మళ్లీ రెండు గంటలపాటు వేచి ఉండి, మరోసారి రక్తం శాంపిల్ ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో, ఎక్కువ సమయంపాటు వేచి చూడటం, రాత్రిపూట ఉపవాసం.. ఇలాంటి కారణాలతో మహిళలు ఈ పరీక్ష చేయించుకోవడానికి విముఖత చూపుతున్నారట. ఈ సమస్యను గుర్తించిన అంతర్జాతీయ డయాబెటిస్ సమాఖ్య.. ఈ పరీక్ష వ్యవధిని ఒక గంటకు తగ్గించాలని సిఫార్సు చేసింది. ఇలా, ఒక గంటలో పూర్తిచేసే పరీక్ష.. రక్తంలో చక్కెర స్థాయులను కచ్చితంగా అంచనా వేస్తుందని పరిశోధనలో తేలింది. ఇందులో భాగంగా.. 369 మంది మహిళలను ఎంపికచేసింది. వీరిలో కొందరికి ప్రసవానంతరం రెండు గంటల టాలరెన్స్ టెస్ట్ చేయగా.. మరికొందరికి గంటలో పూర్తయ్యే పరీక్ష నిర్వహించారు. ఆశ్చర్యకరంగా.. రెండు రకాల పరీక్షల ఫలితాలు సరిపోలినట్టు పరిశోధకులు వెల్లడించారు. ఈ చిన్న పరీక్షతో భవిష్యత్తులో షుగర్ వ్యాధి ముప్పు నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు.

# వాల్ నట్స్‌ను రోజూ తింటే ఎన్ని పోషకాలు లభిస్తాయో తెలుసా..?



మన శరీరానికి పోషకాలను అందించే ఎన్నో రకాల ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ ఇష్టాలు, అభిరుచులకు అనుగుణంగా, తమ స్థోమతను బట్టి ఆయా ఆహారాలను తింటుంటారు. అయితే పోషకాల విషయానికి వస్తే మనకు నట్స్ ఎంతో దోహదం చేస్తాయని చెప్పవచ్చు. నట్స్‌లో వాల్ నట్స్ మనకు ఎక్కువ లాభాలను అందిస్తాయి. కానీ జీడిపప్పు, బాదంపప్పు అంటే చాలా మందికి ఇష్టంగా ఉంటుంది. వాల్ నట్స్ ను వాటి రుచి కారణంగా చాలా మంది తినరు. అయినప్పటికీ వీటిల్లోనే పోషకాలు అధికంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాల్ నట్స్‌ను రోజూ నానబెట్టి తినాలని వారు సూచిస్తున్నారు. వాల్ నట్స్‌లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి.

అధిక బరువు తగ్గుతారు..: వాల్ నట్స్‌లో ఆల్ఫా–లినోలీనిక్ యాసిడ్ (ఆలా) అనే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. అలాగే మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. వాల్ నట్స్‌లో ప్రోటీన్లు కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి శరీర కణజాలాన్ని పునర్నిర్మించేందుకు సహాయ పడతాయి. కణజాలం మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటుంది. కణజాలం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వాల్ నట్స్‌ను తీసుకోవాలి. వాల్ నట్స్‌లో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీంతో బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. కొవ్వు కరుగుతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర ఉన్న కొవ్వు తొలగిపోతుంది.

చర్మ సంరక్షణకు..: వాల్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఆరోగ్యంగా ఉంటాయి. వాల్ నట్స్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి తేమగా ఉంటుంది. మృదువుగా మారుతుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. వృద్ధాప్య ఛాయలు దరిచేరవు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వాల్ నట్స్‌లో ఫోలేట్ (విటమిన్ బి9) అధికంగా ఉంటుంది. ఇది డీఎన్‌ఏ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాలు తయారయ్యేందుకు దోహదం చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను గర్భిణీలు తింటే శిశువులకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. వారిలో పుట్టుక లోపం రాకుండా చూడవచ్చు.

కండరాల పనితీరుకు..: వాల్ నట్స్‌లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు రోజూ వాల్ నట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. అలాగే వాల్ నట్స్‌లో ఉండే మెగ్నిషియం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. దీని వల్ల మైండ్ రిలాక్స్ అయి రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వాల్ నట్స్‌లో అధికంగా ఉండే ఫాస్ఫరస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వాల్ నట్స్‌ను రోజూ తినడం వల్ల వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఇలా వాల్ నట్స్‌ను రోజూ తింటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# తిప్పతీగ రసంలో పసుపు కలిపి తాగితే ఎన్ని లాభాలు ఉంటాయో తెలుసా..?

## అనేక వ్యాధులు నయమవుతాయి..!



ఆయుర్వేదంలో ఎన్నో రకాల మూలికలు, మొక్కలు మనకు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల మొక్కలు మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతాయి. కానీ అలాంటి ఔషధ మొక్కల గురించి చాలా మందికి తెలియదు. వాటిల్లో తిప్పతీగ కూడా ఒకటి. తిప్ప తీగ కాండం లావుగా ఉంటుంది. దీన్ని చాలా సులభంగా గుర్తించవచ్చు. ఈ మొక్క తీగ జాతికి చెందినది.

మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లోనే పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో తిప్పతీగ మనకు ఎక్కువగా కనిపిస్తుంది. తిప్ప తీగ ఆకుల నుంచి రసం తీసి తాగవచ్చు. ఈ రసంలో కాస్త పసుపు కలిపి తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. తిప్పతీగ అనేక వ్యాధులను నయం చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

రోగ నిరోధక వ్యవస్థకు..: తిప్పతీగ రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని దాన్ని ఒక కప్పు నీటిలో కలపాలి. అందులోనే కాస్త పసుపు, మిరియాల పొడి, దాల్చినచెక్క పొడి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపున తాగాలి. ఈ పదార్థాలు కొందరిలో అలర్జీలను కలిగించవచ్చు. కనుక అలర్జీ సమస్య ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తాగకూడదు. ఈ విధంగా తయారు చేసిన తిప్పతీగ మిశ్రమాన్ని తాగితే అనేక లాభాలు కలుగుతాయి. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల అనేక ఔషధ గుణాలు లభిస్తాయి. అనేక రోగాలను తగ్గించుకోవచ్చు. దీంతో రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఎలాంటి రోగం అయినా సరే తగ్గిపోతుంది.

కీళ్లు, మోకాళ్ల నొప్పులకు..: తిప్పతీగ మిశ్రమంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల సమస్యతో బాధపడుతున్నవారు రోజూ ఈ మిశ్రమాన్ని తాగితే ఫలితం ఉంటుంది. ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే మోకాళ్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ మిశ్రమాన్ని సేవించడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు ఉండవు. అలాగే కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే ఎంతో ఫలితం ఉంటుంది.

డయాబెటిస్ అదుపులో..: తిప్పతీగలో షుగర్‌ను తగ్గించే గుణాలు ఉంటాయి. అలాగే ఈ మిశ్రమంలో కలిపిన అన్ని పదార్థాలు కూడా షుగర్‌ను గణనీయంగా తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ సేవిస్తుంటే షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు. దీంతో డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. తిప్పతీగ, పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ మిశ్రమాన్ని సేవిస్తుంటే మొటిమలు, వాపులు తగ్గుతాయి. ముఖంపై ముడతలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తుంది. చర్మం మృదువుగా కూడా ఉంటుంది. ఈ మిశ్రమం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ మీరు ఏదైనా వ్యాధికి మందులను వాడుతుంటే ఆయుర్వేద వైద్యులను సంప్రదించి దీన్ని వాడడం ఉత్తమం. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంటుంది.

# వ్యర్థం కాదు.. బలం!



చెత్తబుట్టలో పడేసే వంటింటి వ్యర్థాలు.. పెరటి మొక్కలకు బలాన్ని ఇస్తాయి. సహజసిద్ధమైన ఎరువుగా పనిచేసి.. మొక్కలు ఏపుగా పెరిగేందుకు సాయపడతాయి. మట్టిసారాన్ని పెంచడంతోపాటు రసాయనాల ముప్పునూ తగ్గిస్తాయి. మరి.. మొక్కల ఎదుగుదలను ప్రోత్సహించే ఆ పదార్థాలేంటో తెలుసుకుందామా!.%శ్రీ% ఆరోగ్యానికి మేలుచేసే గ్రీన్ టీ.. మొక్కల ఎదుగుదలలోనూ ముందుంటుంది. వేడినీటిలో ముంచి పక్కన పడేసిన 'గ్రీన్ టీ' బ్యాగుల్లోని తేయాకును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇది మొక్కలకు సహజ ఎరువుగా పనిచేస్తుంది. దీన్ని అలాగే మొక్కల మొదళ్లలో వేస్తే సరిపోతుంది. దీంతోపాటు ఒక లీటర్ నీటిలో కొన్ని గ్రీన్ టీ బ్యాగులు వేసి.. కొన్ని గంటల పాటు నాననివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగులను బాగా పిండేసి.. ఆ నీటిని మొక్కలపై పిచికారీ చేయాలి. ఇలా చేస్తే.. మొక్కలు మరింత ఏపుగా పెరుగుతాయి. మొక్కలను చీడపీడల నుంచి కాపాడటంలో ఉల్లిపొట్టు కీలకపాత్ర పోషిస్తుంది. బయట పడేసే ఉల్లిపొట్టును మొక్కల పొదల్లో వేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఐదు లీటర్ల గోరు వెచ్చని నీటిలో 20 – 30 గ్రా. ఉల్లిపొట్టు వేసి.. నాలుగు రోజులపాటు పక్కన ఉంచాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని మొక్కలపై పిచికారీ చేస్తే.. మొక్కలకు బలం వస్తుంది. తొక్కే కదా!' అని పారేసే అరటి తొక్కలోనూ.. మొక్కలకు అవసరమయ్యే పోషకాలు ఎన్నో ఉంటాయి. అరటిపండు తొక్కల్ని మొక్కల మొదళ్ల వద్ద వేసి.. దానిమీద కొద్దిగా మట్టిని కప్పాలి. కొన్నిరోజులకు ఆ తొక్కలు మట్టిలో కలిసిపోయి.. ఎరువుగా మారుతాయి. ముఖ్యంగా, పూల మొక్కలు విరివిగా పూసేందుకు ఈ ఎరువు అద్భుతంగా పనిచేస్తుంది.

# అందానికి ఆహారం



అందాన్ని కాపాడుకోవడం.. కొంచెం కష్టంగానే ఉంటుంది. ముఖ్యంగా చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే.. అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది. అయితే, బయటినుంచి ఎన్ని క్రీములు రాసినా, ఎంత మెరుగులు దిద్దినా మండే ఎండల్లో వ్యర్థమే అవుతుంది. సరైన ఆహారం తీసుకున్నప్పుడే.. వన్నె తగ్గని అందం సొంతమవుతుంది. ఈ క్రమంలో చర్మ సంరక్షణలో కొన్ని ముఖ్యమైన అంశాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. హైడ్రేషన్: వేసవిలో చర్మం హైడ్రేటెడ్‌గా ఉండాలంటే.. అవకాడో, పుచ్చకాయలు, దోసకాయలు, స్వీట్ పొటాటో, టమాటా, గ్రీన్ టీ.. తీసుకోవడం మంచిది. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్లు.. శరీరానికి మరింత శక్తినిస్తాయి. ఇందులోని యాంటి ఏజింగ్ లక్షణాలు.. చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. స్వీట్ పొటాటో.. నేచురల్ సన్‌బ్లాక్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే బీటా కెరోటిన్.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుచ్చకాయలు, దోసకాయలు అధిక శాతం నీటితో నిండి ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేయడంతోపాటు ఇన్‌ఫ్లమేషన్, చికాకును తగ్గిస్తాయి. వడదెబ్బ వల్ల కలిగే నొప్పిని నివారిస్తాయి. విటమిన్లు: వేసవిలో దెబ్బతిన్న చర్మం మళ్లీ మెరుగ్గా మారాలంటే.. ఆహారంలో విటమిన్లు అధికంగా ఉండేలా చూసుకోవాలి. కొలాజెన్ ఉత్పత్తి కోసం ఆహారంలో విటమిన్ సి ఉండాలి. నారింజ, నిమ్మకాయలు, ద్రాక్షపండ్లలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. క్యారెట్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది చర్మంపై ముడతలు, గీతలు తగ్గించడంతోపాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో ముందుంటుంది. కేల్ ఆకుకూర.. వేసవిలో అనేక ప్రయోజనాలను అందిస్తుంది.


ఇందులోని విటమిన్ ఎ.. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీన్ని సలాడ్, సూప్‌లో తీసుకోవడం ద్వారా.. ఇందులోని విటమిన్లన్నిటినీ శరీరానికి అందించవచ్చు. ఇక గ్రీన్ టీలో ఉండే శక్తిమంతమైన ఫ్లేవనాయిడ్స్.. చర్మాన్ని ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి. చర్మం ఎక్కువగా సాగకుండా నిరోధించడంతోపాటు ముడతలు పడకుండా చూస్తాయి. ఉల్లి వెల్లుల్లి కలిపి తింటే..వంటింట్లో ఉల్లి, వెల్లుల్లి తప్పనిసరిగా ఉంటాయి. దాదాపుగా అన్ని రకాల ఆహారాల్లో వీటిని వాడుతూ ఉంటారు.

# ఉల్లి, వెల్లుల్లి కలిపితింటే



ఏం జరుగుతుంది? ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా? దీనికి నిపుణులు చెబుతున్న సమాధానాలు ఇవిగో%ఔ%రెండిట్లో పోషకాలు: ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది. రెండిట్లోనూ యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ గుణాలు ఉంటాయి. కాబట్టి, వీటిని కలిపి తీసుకోవడం వల్ల మన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పదేపదే జబ్బు పడకుండా ఉంటాం. మైగ్రెయిన్ నుంచి ఉపశమనం: అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్నవాళ్లు ఉల్లి, వెల్లుల్లిని కలిపి తినాలి. ఇలా చేస్తే కొంతకాలానికి ఈ సమస్య నుంచి విముక్తి లభిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, పార్శ్వపు నొప్పి (మైగ్రెయిన్)తో బాధపడుతున్న వారికి కూడా ఈ రెండు మంచి ఔషధాలుగా పనిచేస్తాయి. అయితే, ఇలా కలిపి తినడానికి ముందు డాక్టర్ సలహా తీసుకుని ఆచరించడం మంచిది. కొలెస్ట్రాల్‌కు బై బై: శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయులు పెరిగినప్పుడు కూడా ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం మంచిది. ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తాయి. ఉల్లి, వెల్లుల్లిలో విటమిన్ బి, సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.

# సోప్ నెయిల్స్ చూశారా?!




నో మేకప్ లుక్ ఇప్పుడు ట్రెండింగ్. ఇంతకు మునుపులా లేయర్లు లేయర్లు మేకప్ వేసుకుని హీరోయిన్‌లా కనిపించాలన్న ట్రెండు పోయి, హీరోయిన్లు కూడా మేకప్ లేకుండా కనిపించాలనుకునే రోజులు వచ్చాయి. మనిషి ఎంత నేచురల్‌గా కనిపిస్తే అంత అందం అన్నట్టు భావిస్తున్నారిప్పుడు. గోళ్ల విషయంలోనూ అచ్చం అదే పోకడ వచ్చింది. 'సోప్ నెయిల్స్' ఫ్యాషన్ మనకు ఆ విషయాన్నే చెబుతుంది. చూడగానే లేత గులాబీ రంగులో, తెల్లగా, ఆరోగ్యంగా, అప్పుడే మెనిక్యూర్ చేసిన గోళ్లలా శుభ్రంగా కనిపించడం వీటి ప్రత్యేకత. ఇందుకోసం లేత రంగుల్లో (న్యూడ్ షేడ్స్) ఉండే మ్యాటీ ఫినిష్ గోళ్ల రంగుల్ని ఎంచుకుంటున్నారు. పైన గాజులా కనిపించాలనుకుంటే గ్లాసీ ఫినిష్ కోట్‌కు ఓటు వేస్తున్నారు. కొంతమంది సబ్బు నురగల్ని పోలినట్టు లైట్‌గా కోట్‌ను వేస్తున్నారు. ఫేక్ నెయిల్స్ అదేనండీ ఆర్టిఫీషియల్ గోళ్లు పెట్టుకున్నా వాటిని ఇలాగే సింపుల్‌గా కనిపించేలా ముస్తాబు చేస్తున్నారు. ఫ్యాషన్ లేదా సింపుల్ లుక్ ఏదైనా అప్పుడే స్నానం చేసినట్టు శుభ్రంగా కనిపించే ఈ గోళ్లు చక్కగా సరిపోతాయి. ఆరోగ్యమే అసలైన అందం మరి అంటున్నాయన్న మాట ఈ ట్రెండింగ్ సోప్ నెయిల్స్!

# 'బరువెక్కుతున్న' భారత్



భారత్ ఊబకాయుల నిలయంగా మారుతున్నదని లాన్సెట్ నివేదిక హెచ్చరించింది. 2050 నాటికి దేశంలో 45 కోట్ల మంది ఊబకాయులు ఉంటారని అంచనా వేసింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా వయోజనులు ఊబకాయం బారినపడతారని తేల్చింది. 2021లో చైనా తర్వాత భారత్‌లోనే స్థూలకాయులు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. పిండి పదార్థాలు, తీపి పదార్థాలను తినడం తగ్గించి, ప్రొటీన్లను ఎక్కువగా తీసుకోకపోతే యువత, పిల్లలు స్థూలకాయం బారిన పడే ప్రమాదం మరింత పెరుగుతుందని హెచ్చరించింది.

# 400 బిలియన్ డాలర్ల ఆదాయంతో గూగుల్ సరికొత్త రికార్డు




ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ భారీ ఆదాయంతో సరికొత్త రికార్డు సృష్టించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కళ్ళు చెదిరే ఫలితాలను ప్రకటించింది. కంపెనీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వార్షిక ఆదాయం వ400 బిలియన్ల (దాదాపు 33 లక్షల కోట్లు) మార్కును అధిగమించి సరికొత్త రికార్డును నెలకొల్పింది.

ఈ మేరకు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా పూర్తి గణాంకాలతో ఆసక్తికరమైన పోస్టును పెట్టారు. అందులో ఈ అద్భుత విజయానికి ప్రధాన కారణం గూగుల్ ప్రవేశపెట్టిన సరికొత్త ంఎ మోడల్ 'ఉవఎతినితి 3' అని సీఈఓ సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. కంపెనీ చరిత్రలో మరే మోడల్‌కు లేనంత వేగంగా జెమిని 3ని వినియోగదారులు ఆదరిస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏఐ ప్రపంచానికి పోటీగా గూగుల్ తీసుకొచ్చిన జెమిని యాప్‌ను నెలకు 750 మిలియన్ల మంది యాక్టివ్ యూజర్లు ఉపయోగిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. దీంతో గూగుల్ క్లౌడ్ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 48% పెరిగి, ఏడాదికి వ70 బిలియన్ల రన్-రేట్‌కు చేరుకుంది. అలాగే యూట్యూబ్ యాడ్స్, సబ్‌స్క్రిప్షన్ల ద్వారా 2025లో వ60 బిలియన్లకు పైగా ఆదాయం సమకూరినట్లు తెలిపారు. గూగుల్ సెర్చ్ విభాగం ఆదాయంలో 17% వృద్ధి నమోదు చేసింది. గూగుల్ వన్, యూట్యూబ్ ప్రీమియం వంటి పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ల సంఖ్య 325 మిలియన్లు దాటడటంతో భారీగా ఆదాయం సమకూరింది.

డైరెక్ట్ ంఖఎ వినియోగం ద్వారా నిమిషానికి 10 బిలియన్లకు పైగా టోకెన్లను జెమిని ప్రాసెస్ చేస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గూగుల్ కళ్ళు చెదిరే ఫలితాలను సాధించడంతో పాటు భారీగా ఆదాయాన్ని సమకూర్చుకుంది. దీంతో 2026 ఆర్థిక సంవత్సరంపై సుందర్ పిచాయ్ ధీమా వ్యక్తం చేశారు. "మా పూర్తి స్థాయి ంఎ స్టాక్ మా పురోగతికి ఇంధనంగా పనిచేస్తోంది. 2026లోకి మేము మరింత ఉత్సాహంగా, బలమైన స్థితిలో అడుగుపెడుతున్నాము. రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతాలు చూడబోతున్నారు" అని సుందర్ పిచాయ్ తన ప్రకటనలో తెలిపారు. దీంతో కేవలం సెర్చ్ ఇంజిన్‌గానే కాకుండా, ంఎ, క్లౌడ్ రంగాల్లో కూడా గూగుల్ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి.

# భారత్ ఎక్కడి నుంచైనా చమురు కొనుగోలు చేయవచ్చు




భారత్, అమెరికా మధ్య నిర్ణయాత్మకమైన ట్రేడ్ డీల్ జరగడం కీలక పరిణామం గా మారిన విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందంతో భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. అయితే ఒప్పందం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే అంశంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారతదేశం తన చమురు అవసరాల కోసం ఏ దేశం నుంచి అయినా ముడి చమురు కొనుగోలు చేసే స్వేచ్ఛను కలిగి ఉందని రష్యా స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఈ మేరకు స్పందించారు. రష్యాతో చమురు కొనుగోళ్లను నిలిపివేసి, అమెరికా, వెనిజులా నుంచి చమురును కొనుగోలు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అంగీకరించారని, తద్వారా భారత్‌పై సుంకాలను తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. సహాయపడుతుందని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ, "భారత్ తన చమురు సరఫరాదారులను వైవిధ్య పరచుకోవడంలో మాకు కొత్తేమీ కనిపించడం లేదు" అని పెస్కోవ్ అన్నారు. "భారత్‌కు రష్యా మాత్రమే ఏకైక చమురు సరఫరాదారు కాదని ప్రపంచ ఇంధన నిపుణులందరికీ తెలుసు. భారతదేశం తన చమురు అవసరాల కోసం ఏ దేశం నుంచి అయినా ముడి చమురు కొనుగోలు చేసే స్వేచ్ఛను కలిగి ఉందని రష్యా స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఈ మేరకు స్పందించారు. భారత్ ఎప్పుడూ వివిధ దేశాల నుంచి చమురును కొనుగోలు చేస్తూనే ఉంటుంది, కాబట్టి ఇందులో వింతేమీ లేదు" అని ఆయన వివరించారు.

# ఉద్యోగులకు కాగ్నిజెంట్ గుడ్‌న్యూస్




ప్రముఖ ఐటీ సేవల సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తమ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2025 సంవత్సరానికి గానూ 100శాతం బోనస్ ప్రకటించింది. రెండేళ్లకు ముందే కంపెనీ తన లక్ష్యాలను చేరినందుకు గానూ ఈ బోనస్ చెల్లింపులు చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ మేరకు కాగ్నిజెంట్ సీఈఓ ఎస్.రవికుమార్ ఉద్యోగులకు పంపిన ఈ-మెయిల్ సందేశంలో పేర్కొన్నారు. "ఉద్యోగుల క్రమశిక్షణ, పనితీరు, కాగ్నిజెంట్‌పై మన క్లయింట్ల నిబద్ధతకు 2025లో కంపెనీ సాధించిన ఫలితాలే ప్రత్యక్ష ఉదాహరణ. ఉద్యోగుల కృషికి గుర్తింపుగా..

100శాతం బోనస్ ప్రోగ్రామ్‌ను అమలుచేస్తాం" అని రవికుమార్ తన సందేశంలో తెలిపారు. ఆదాయ వృద్ధి, లాభాలు వంటి అంశాల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన అగ్ర శ్రేణి సంస్థల జాబితాలో కాగ్నిజెంట్ చేరింది. 'విన్నర్స్ సర్కిల్'గా అభివర్ణించే ఈ జాబితాలో 2027 నాటికి చేరాలని కాగ్నిజెంట్ లక్ష్యంగా పెట్టుకోగా.. 2025లోనే కంపెనీ దాన్ని సాధించగలిగింది. 2025 మొత్తానికి కాగ్నిజెంట్ ఆదాయం 7% పెరిగి 21.10 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.90 లక్షల కోట్ల)కు చేరింది. జనవరి-డిసెంబరును ఆర్థిక సంవత్సరంగా ఈ కంపెనీ పరిగణిస్తుంటుంది. అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 3.50 లక్షల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో మెజార్టీ ఉద్యోగులు భారత్‌లోనే పని చేస్తున్నారు.

# మళ్లీ బంగారం, వెండి ధరలు ఢమాల్



పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న వేళ పేద, మధ్య తరగతి కుటుంబాలకు బంగారం, వెండి ధరలు అమాంతం దిగి వస్తున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో నేడు 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం10 గ్రాములపై ఏకంగా రూ.5,020 తగ్గి, ప్రస్తుతం రూ. 1,54,420 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములపై రూ.4,600 మేర పడిపోయింది. దీంతో నేటి ధర రూ.1,41,550కు చేరింది. అదేవిధంగా బంగారంతో పాటే వెండి ధర కూడా నేలచూపులు చూసింది. కేవలం ఒక్కరోజు వ్యవధిలోనే వెండి ధర భారీగా పతనమైంది.


నిన్నటి ధరతో పోలిస్తే ఏకంగా రూ.20 వేలు తగ్గి, ప్రస్తుతం రూ.3 లక్షల వద్దకు చేరుకుంది. అయితే, గత ఐదు రోజులుగా వరుసగా తగ్గుతూ వచ్చిన ధరలు, నిన్నటి రోజున స్వల్పంగా పెరిగిన విషయం తెలిసిందే. అయితే, ఆ సంతోషం ఎంతోసేపు నిలవలేదు. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకున్న పరిణామాలు, డాలర్ విలువలో మార్పుల కారణంగా ఒక్క రోజులోనే ధరలు మళ్లీ భారీగా పతనమయ్యాయి. ఈ తగ్గుదల ఇలాగే కొనసాగుతుందా లేదా మళ్లీ పుంజుకుంటుందా అనేది మార్కెట్ నిపుణుల విశ్లేషణపై ఆధారపడి ఉంటుంది.

# తిరిగి పుంజుకుంటున్న రూపాయి.. ఒక్క రోజే 97 పైసలు జంప్



గత కొద్ది రోజులుగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఒత్తిడిని ఎదుర్కొన్న భారత రూపాయి, ఎట్టకేలకు తిరిగి పుంజుకుంది. అమెరికన్ డాలర్ విలువ స్వల్పంగా బలహీనపడటం, దేశీయ మార్కెట్లలోకి పెట్టుబడులు తిరిగి రావడంతో రూపాయి మారకం విలువ ఒక్క రోజే 97 పైసలు బలపడింది.దీనితో ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89.27 వద్ద కొనసాగుతోంది. ఈ రికవరీ ఎగుమతిదారులు, దిగుమతి దారులకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తోంది. అమెరికా ఆర్థిక విధానాల్లో మార్పులు. గ్లోబల్ మార్కెట్ పరిస్థితులు భారత్‌కు అనుకూలంగా మారడమే రూపాయి బలోపేతానికి ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత కొద్ది నెలలుగా రూపాయి విలువ చారిత్రాత్మక కనిష్ట స్థాయిలకు పడిపోయి ఆందోళన కలిగించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఈ డిసెంబర్ నెలలోనే రూపాయి విలువ తొలిసారిగా రూ. 91 మార్కును దాటి 91.14 వద్ద ఆల్‌టైమ్ లో రికార్డును తాకింది. అమెరికా విధించిన 50 శాతం దిగుమతి సుంకాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమయానుకూలంగా జోక్యం చేసుకుని డాలర్లను విక్రయించడం, తాజాగా డాలర్ ఇండెక్స్ తగ్గడంతో రూపాయి మళ్లీ 90 మార్కు దిగువకు చేరి బలమైన స్థితిలోకి రావడం విశేషం.

# ఎంసీఎక్స్‌లో వెండి ధర 6 శాతం పతనంఇన్వెస్టర్లలో మొదలైన గుబులు




హద్దులు లేకుండా దూసుకుపోయిన వెండి ధరలు ఒక్కసారిగా కుప్పకూలాయి. ఎంసీఎక్స్ మార్కెట్‌లో వెండి ధరలు ఒకే రోజు సుమారు 6 శాతానికి పతనమై అందరినీ ఆశ్చర్యపోయేలా చేస్తున్నాయి. దీంతో కిలో వెండి ధర తన రికార్డు స్థాయి నుంచి భారీగా దిగిరావడంతో ఇన్వెస్టర్లలో గుబులు మొదలైంది. జనవరిలో రూ.4.20 లక్షల గరిష్ట స్థాయిని తాకిన వెండి, ఫిబ్రవరి మొదటి వారంలో ఏకంగా రూ.1.94 లక్షల వరకు పడిపోయింది. అమ్మకాల ఒత్తిడి ఎంత తీవ్రంగా ఉందంటే, మార్కెట్‌లో వెండి ఫ్యూచర్స్ లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కొత్త చైర్మన్‌గా కెవిన్ వార్ష్ నియామకం జరిగే అవకాశం ఉందన్న వార్తలతో డాలర్ ఇండెక్స్ బలపడింది. .

ఇది బంగారం, వెండి ధరలపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. గత నెలలో వెండి ధరలు 150 శాతానికి పైగా పెరగడంతో ఇన్వెస్టర్లు ఒక్కసారిగా లాభాలను స్వీకరించడం ప్రారంభించారు. అదేవిధంగా మరోవైపు 2026 కేంద్ర బడ్జెట్‌లో దిగుమతి సుంకాలపై వచ్చిన ఊహాగానాలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అంతర్జాతీయ ఎక్స్ఛేంజీలు వెండిపై మార్జిన్ అవసరాలను పెంచడంతో ట్రేడర్లు తమ వద్ద ఉన్న నిల్వలను విక్రయించాల్సి వచ్చింది.

దీంతో కిలో వెండి ధర తన రికార్డు స్థాయి నుంచి భారీగా దిగిరావడంతో ఇన్వెస్టర్లలో గుబులు మొదలైంది. జనవరిలో రూ.4.20 లక్షల గరిష్ట స్థాయిని తాకిన వెండి, ఫిబ్రవరి మొదటి వారంలో ఏకంగా రూ.1.94 లక్షల వరకు పడిపోయింది. అమ్మకాల ఒత్తిడి ఎంత తీవ్రంగా ఉందంటే, మార్కెట్‌లో వెండి ఫ్యూచర్స్ లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. ఇంత భారీ పతనం సంభవించినప్పటికీ ఆర్థిక నిపుణులు మాత్రం ఈ పరిణామాన్ని హెల్తీ కరెక్షన్‌గా పేర్కొనడం గమనార్హం.

# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు.. కుప్పకూలిన సెన్సెక్స్, నిఫ్టీ!



కేంద్ర బడ్జెట్ ప్రకటనల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనై, పెట్టుబడిదారులను ఆందోళనలో పడేశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి దలాల్ స్ట్రీట్ రక్తపాతాన్ని చవిచూసింది, ఫలితంగా ప్రధాన సూచీలు భారీ నష్టాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ ఏకంగా 1546 పాయింట్లు పతనమై 80,722 స్థాయికి చేరుకోగా, నిఫ్టీ సైతం 495 పాయింట్లు కోల్పోయి 24,825 వద్ద స్థిరపడింది. బడ్జెట్ అనంతర పరిణామాలు మార్కెట్ సెంటిమెంట్‌ను పూర్తిగా దెబ్బతీశాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ముఖ్యంగా డెరివేటివ్స్ మార్కెట్లో ట్రేడింగ్ చేసే వారిపై ప్రభుత్వం అదనపు భారం మోపడం మార్కెట్ల పతనానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఈడూ) విభాగంలో సెక్యూరిటీస్ ట్రాన్జాక్షన్ ట్యాక్స్ (ూఝ) పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఇన్వెస్టర్లలో అమ్మకాల ఒత్తిడిని పెంచింది.

ఈ పన్ను పెంపు వల్ల లాభాల మార్జిన్ తగ్గుతుందనే భయంతో ట్రేడర్లు పెద్ద ఎత్తునషేర్లను వదిలించుకోవడానికి మొగ్గు చూపారు. దీని ప్రభావం మార్కెట్లోని దాదాపు అన్ని రంగాలపై స్పష్టంగా కనిపించింది. సెన్సెక్స్ టాప్ 30 ఇండెక్స్‌ను పరిశీలిస్తే, దాదాపు అన్ని దిగ్గజ కంపెనీల షేర్లు నష్టాల బాట పట్టాయి. బ్యాంకింగ్, ఆటోమొబైల్, మెటల్ రంగాల షేర్లు భారీగా పతనమై సూచీలను కిందకు లాగాయి.

అయితే, ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఎఅూ, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, మరియు టైటాన్ వంటి కొన్ని కంపెనీలు మాత్రం స్వల్ప లాభాలతో గట్టెక్కడం గమనార్హం. ఐటీ మరియు ఫార్మా రంగాలు కొంతవరకు మద్దతు ఇచ్చినప్పటికీ, మిగిలిన బ్లూచిప్ షేర్ల అమ్మకాల ధాటికి మార్కెట్ కోలుకోలేకపోయింది.

# ఎయిర్ ఇండియా 'నమస్తే వరల్డ్' ఆఫర్లు....




ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'నమస్తే వరల్డ్' పేరుతో తీసుకొచ్చిన ఈ ఆఫర్ల కింద విమాన టికెట్‌పై 20 శాతం తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంతో దేశీయంగా ప్రారంభ విమాన టికెట్ ధర రూ.1,499గా నిర్ణయించిన సంస్థ..అంతర్జాతీయ రూట్‌లో రూ.5,033కి విక్రయించనున్నది. ఉత్తర అమెరికా, యూరప్, బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల మధ్య నడిచే విమాన సర్వీసులకు ఈ ఆఫర్ వర్తించనున్నది.

# తెలంగాణకు నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలు మంజూరయ్యాయి. ఈ కొత్త పాఠశాలలు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల (చెల్గల్), వనపర్తి (నాగవరం) జిల్లాల్లో ఏర్పాటు కానున్నాయి. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కేంద్ర విద్యా ప్రమాణాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాల యాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది.ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రం లో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకుంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది.మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధిలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది.




# ఇండిగో వ్యవహారం వెనుక కుట్ర?

న్యూఢిల్లీ: ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్థంతర ంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు. ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బంది కరమైన వాతావరణాన్ని కలిగించింది.విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కీస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కీస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలేబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు..

సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది. అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

# యాసభాషల వ్యాకరణం..!

ప్రామాణిక వైయాకరణుల గ్రంథాలు, భాష్యకారుల రచనలు చదువుతున్న కొద్దీ ఆనాటి పండితుల్లో సైతం ఏవో తెలియని గడబిడలుండేవని తెలుస్తుంది. వారి భ్రమల వల్లో, ఇతర కారణాల వల్లో వారి రచనల్లో కొన్ని తారుమారులు, ఆక్షేపణలు దొర్లాయని కూడా అర్థమౌతోంది. నేడు కూడా మనలో కొందరు వ్యాస రచయితలు అదే రీతిగా భ్రమలు, ప్రలోభాలకు గురవుతూ నిజమైన వైయాకర ణులకు అన్యాయం చేస్తున్నారా? గత చరిత్ర నుంచి గుణపాఠం నేర్చుకున్నదేనా? అన్న భావనలు కలుగుతున్నాయి. కాలం మారింది. టెక్నాలజీ పెరిగింది. అయినా ఆ దుష్ప్ర'భావ'జాలాలు వదలకపోవ డం, విశాల దృక్పథం కొరవడటం బాధాకరమే! గ్రాంథిక భాషకు వ్యాకరణ రచన 'ఆంధ్ర శబ్ద చింతామణి'తో మొదలై డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య(వ.గో.కృ)తో ఆగిపోయి ంది. చాలామంది బహుజనపల్లి వారే గ్రాంథిక భాష వ్యాకరణ రచనలో చివరి వారనుకుంటారు కానీ, డాక్టర్ వ.గో.కృ. పరిష్కరించిన సమూల శ్రీమదాంధ్ర ఋగ్వేద సంహిత (తి.తి.దే) సంపుటాలు చదివితే కొత్త ఛందస్సులో అనువాద పద్యాలు దర్శనమిస్తాయి. అంటే డాక్టర్ వ.గో.కృ. కూడా చివరగా గ్రాంథిక భాషకై కొద్దో గొప్పోవ్యాకరణాన్ని జోడించినట్లే కదా! వ్యావహారిక భాషను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు దాదాపు రెండున్నర శతాబ్దాల క్రితం ఇద్దరుపెద్ద ఉద్యమమే చేసి 'వ్యావహారిక భాషకు వ్యాకరణం రచిస్తామని ఘంటాపథంగా శపథం చేశారు. ఆ తర్వాత వారు రాయలేక కన్ను మూశారు. 'వ్యావహారిక భాషా వ్యాకరణం' అనేశీర్షికనే అందిపుచ్చుకొని 1956లో వ్మాయ మహోధ్య క్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య తన 29వ యేటే 1474 సూత్రాలతో అమోఘమైన (యాసభాషల) వ్యాకరణం రచిం చి, 1958లో ప్రథమ ముద్రణగా వెలువరించారు. ఈ ఉద్గ్రంథం అ ప్పటి ప్రసిద్ధ కవి పండితుల, ఆచార్యుల ప్రశంసలందుకొని, ప్రామాణికతకు సూచికగా నిలిచింది. 1990 సంవత్సరం తర్వాత మార్కెట్లో ఈ వ్యాకరణ గ్రంథం అందుబాటులో లేనందున, సినిమా మీడియా ప్రభావం వల్ల ఆ గ్రంథ ప్రాచుర్యం తగ్గింది. ఫలితంగా ఇప్పుడు సూత్రాల రూపేణా ఉన్న వ్యాకరణమే అసలైందని పదే పదే చెప్పాల్సిన దుస్థితి ఏర్పడింది. పైగా కొందరు అసలు వ్యావహారిక 'భాషా వ్యాకరణ'మే లేదని బుకాయింపు రచనలు చేయనారంభిం చారు. ఇలాంటి బ్లాక్మెయిల్ రచనలు మన తెలుగు సాహిత్యంలో గతంలో కూడా జరిగాయంటే నమ్మశక్యం కాదు. సాక్షాత్తూ 'ఆంధ్ర శబ్ద చింతామణి' గ్రంథమే సుమారు 600 ఏండ్లు అజ్ఞాతంలో ఉంది. 'అధర్వణ కారికలు' కూడా సుమారు 300 ఏండ్లు అజ్ఞాతంలోనే ఉంది. ఈ రెండు విషయాలనూ అహోబిలుడనే పండితుడు తన పద్యాల్లో తెలిసో తెలీకో పొందుపరిచాడు. ఇతని నిజనామం 'గాలి ఓబులయ్య'. ఈ పేరు గంభీరంగా లేదనో ఏమో.. ఆ పేరును సంస్కృతీకరించి 'ప్రభంజనం-అహోబిలపతి'గా తన గ్రంథాలలో రాసుకొన్నాడనివిదితమవుతోంది. కాగా ఈఅహోబిలుడే-కేతన మహాకవి రచించిన 'ఆంధ్రాభాషాభూషణం' అనే వ్యాకరణ గ్రంథా న్ని చదివి బాగా ఆక్షేపించాడు. చింతామణి వ్యాకరణ గ్రంథం ఉన్నదని తెలిసీ దాన్ననుసరించాక కేతన తనదైన శైలిలో కొత్త వ్యాకరణ రచన చేశాడన్న భ్రమతోనే అహోబిలుడు ఆక్షేపిస్తూ కొన్ని రచనలు చేశాడు. అంతేకాక మరికొందరు సమకాలి కులుసైతం కేతనను బాగా ఆక్షేపించారని చరిత్ర చెప్తున్నది. పోక డలు నేడు కూడా వ్యాకరణాల విషయంలో పునరావృతమవుతుండ టం తీవ్ర విచారకరం. 1958లో ప్రథమ ముద్రణగా వెలువడిన 'వ్యావహారిక భాషా వ్యాకరణం' గ్రంథాన్నే స్వల్ప మార్పులతో ద్వితీయ ముద్రణగా తేవడం మన తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలకు గర్వకారణం.

# అభివృద్ధి వైపు మావోయిస్టు ప్రాంతాలు



రాయ్ పూర్: రాజ్యాంగపై, ప్రభుత్వాలపై విశ్వాసం లేక.. దశాబ్దాలుగా నక్సలైట్లు, మావోయిస్టుల పేరుతో ప్రత్యామ్నాయ ఉద్యమాలు నడిపారు. అయితే మొదట్లో ఉద్యమ సిద్ధాంతాలు బాగానే ఉన్నాయి. ప్రజలు మద్దతు ఇచ్చారు. కానీ క్రమంగా ఉద్యమ సిద్ధాంతం దారితప్పింది. దీంతో ప్రజలు దూరమవూతు వచ్చారు. ప్రస్తుతం సంఘ విద్రోహ శక్తులుగా మారారు. దీంతో కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత చేపట్టింది. చాలా మంది ఎన్కౌంటర్లో హతమవ్వగా, వందల మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో మావోయిస్టుల కారణంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. తెలంగాణ, ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామం కొండపల్లి మావోయిస్టు ప్రభావిత గ్రామం. సవంత్సరాలుగా అక్కడ అభివృద్ధి జాడలేదు. ప్రాథమిక వసతులు కూడా లేకుండా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సమస్యలతో సహవాసం చేస్తున్నారు. మావోయిస్టుల అంతంతో ఇప్పుడు ఆ గ్రామంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. చెక్కించిన మావోయిస్టుల కారణంగా అనేక సంవత్సర్లుగా పెడుతూ ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి. ప్రాథమిక వసతులు లేకుండా వింత పరిస్థితుల్లో జీవిస్తున్న ప్రజలకు కొత్త ఆశ కలిగింది.కొండపల్లి గ్రామానికి మొబైల్ టవర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు సంబరాలు మొదలయ్యాయి. పలువురు దూర ప్రాంత బంధువులతో సంభాషణ జరపడం ప్రారంభించారు, సాంకేతిక పరిజ్ఞానం స్ఫూర్తిగా మారింది. గ్రామానికి రహదారులు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని కొత్త దిశగా నడిపిస్తున్నాయి.తొలి మూడు అగ్రిమెంట్ల ఆధారంగా, ఛత్తీస్గఢ్ ప్రభుత్వం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న ప్రత్యేక పథకాల ద్వారా కొండపల్లి వంటి గ్రామాలకు సాంకేతిక మరియు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి దారి తీస్తోంది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు అగ్రిమెంట్లతో తమ భవిష్యత్ మారుతుందని సంబురాలు చేసుకుంటున్నారు. ఛత్తీస్గఢ్ ప్రభుత్వం నియాద్ నెల్లార్ వంటి అంటే నా గ్రామము.. నా అభివృద్ధి అనే పథకంలో భాగంగా నక్సల్ ప్రభావిత గ్రామాల్లో కొండపల్లికి మొబైల్ తీసుకువచ్చారు.

# కౌలు రైతులకు ఎపి ప్రభుత్వం శుభవార్త

## లక్ష వరకు రుణం మంజూరు చేయడానికి నిర్ణయం

**అమరావతి,తెలంగాణ దిశ :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు రైతులకుశుభవార్త చెప్పింది. సాగు పెట్టుబడి కోసం రూ. లక్ష వరకు రుణాలు ఇవ్వాలని నిర్ణయించింది. పీఏసీఎస్ల ద్వారా ఈ రుణాలు మంజూరు చేయను న్నారు. కౌలు రైతులను మరింత ప్రోత్సహించే ప్రణాళికలో భాగంగా అర్హులైన కౌలు రైతులకు రూ.లక్ష వరకు రుణాలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తోంది. వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుంచి రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల వివరాలు సేకరించే పక్రియను వేగవంతం చేశారు. ఈ వివరాల సేకరణ పూర్తయిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే అవకాశం ఉంది. రుణాలు విత్తనాలు, ఎరువులు, కూలీ ఖర్చుల వంటి ముఖ్యమైన వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.ఈ రుణ ప్రయోజనం పొందేందుకు లబ్ధిదారులు సంబంధిత అధికారుల నుంచి జారీ చేయబడిన కౌలు పత్రాలు కలిగి ఉండాలి. కొందరు కౌలు రైతులు సహకార సంఘం పరిధిలో నివాసం ఉంటూ ఆ సంఘంలో సభ్యత్వం కలిగి ఉండాలి. ఈ రుణానికి దరఖాస్తు చేసే రైతు కౌలు పత్రంలో చూపించిన సాగు భూమి ఎకరాకు తగ్గకుండా ఉండాలి. అసైన్డ్ భూములు సాగు చేస్తున్న కౌలు పత్రాలు ఉన్నవారు మాత్రం ఈ రుణాలకు అర్హులు కాదు. సొంత ఇల్లు ఉన్నవారికి లోన్ మంజూరు చేయడంలో అధిక ప్రాధాన్యత ఇస్తారు.


# గ్రేటర్ లోపునర్విభజన లొల్లి..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** సినిమాలో ఏదోమ్యాప్ ముందు పెట్టుకుని ముక్కలు ముక్కలు చేసి పంచుకున్న సీన్ గుర్తుస్తోంది గ్రేటర్లోని వార్డుల విభజన చూస్తే. ఓ ప్రాతిపదిక అంటూ లేకుండా గ్రేటర్ మ్యాప్ ముందు పెట్టుకుని గీతలు గీస్తూ వార్డుల విభజన చేశారంటూ ఆరోప ణలు వస్తున్నాయి.గ్రేటర్ ని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాలన మొత్తం బల్దియా ఆధ్వర్యంలోకి వచ్చింది.వార్డుల పునర్విభజన చేసిన అధికారులు 150 నుంచి 300 వార్డులకు పెంచారు. ఈనెల 9వ తేదీ నుంచి అధికారికంగా ఏడు రోజులపాటు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అయితే వార్డుల విభజన మ్యాపులు..జనాభా లెక్కలు ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా తోచినట్లు విభజన చేశారంటూ విమర్శలు వస్తున్నాయి. ఓల్డ్ సిటీలో ఎంఐఎంకు అనుకూలంగా వార్డులను విభజించారంటూ బీజేపీ ఆరోపిస్తోంది.గ్రేటర్లో 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనం తర్వాత.గ్రేటర్ ని మూడు విభాగాలు డివైడ్ చేస్తారని టాక్ నడిచింది. కానీ అందరి అంచనాలకు విరుద్ధంగా.. హైదరాబాద్ లో 150 వార్డులను 3వందలకు పెంచింది సర్కార్. అయితే వార్డుల విభజనపై రాజకీయ పార్టీలు గుర్రుగా ఉన్నాయి. వార్డుల విభజనపై ఎంఐఎం శాసనసభ్యులు, కార్పొరేటర్లు అక్బరుద్దీన్ ఓవైసీ ఆధ్వర్యంలో కమిషనర్తో భేటీ అయ్యారు. తమ ప్రాంతాల్లోని పలు వార్డుల విభజనపై వారు కమిషనర్కు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశారు.వార్డ్ హద్దులు క్లియర్గా లేవనేది రాజకీయ పక్షాల వాదన. ప్రధానంగా సెంట్రల్ సిటీలో వార్డుల సంఖ్య కొంత పెరిగింది. ఇక విలీన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను ఒకటి రెండు వార్డులుగా మాత్రమే విభజించారు. అయితే ఇందులో జనాభాను ప్రాతిపదికగా తీసుకొని వార్డుల విభజన చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ అంశంలో క్లారిటీ లేదట. మరోవైపు నాచురల్బౌండరీస్ అనుసరించి వార్డును విభజించామని అధికారులు చెబుతున్నారు. వాటి విషయం లోనూ లోకల్ లీడర్లకు క్లారిటీ రావడం లేదు. తమ డివిజన్లో తమకే తెలియని నేచురల్ బౌండరీస్ను అధికారులు గుర్తించి పేర్కొ నడంతో నోరువెళ్లబెట్టడం కార్పొరేటర్ల వంతు అవుతోందివార్డుల విభజన వైశాల్యాన్ని బట్టి చేశారా జనాభాను బట్టి చేశారా అన్నదానిపై క్లారిటీ లేదు. ఈ విషయంలో డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులకు కూడా క్లారిటీ లేకపోవడంతో..వారు కార్పొరేటర్లు, పొలిటికల్ లీడర్లు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేకపోతు న్నారట. అటు కొత్తగా వచ్చిన కమిషనర్ కూడా క్లారిటీ ఇవ్వలేక ఎవరికీ అందుబాటులోకి రావడం లేదంటు న్నారు పలువురు కార్పొరేట ర్లు.ఏ వార్డులో ఎంత జనాభా ఉన్నారు..? ఏవార్డు వైశాల్యం ఎంత.? అనేది చెప్పేవారే లేరట. పైగా వార్డ్ బౌండరీలనుఈజీగా గుర్తించేలా మ్యాపులను కూడా విడుదల చేయలేదు. దాంతో డీలిమిటేషన్పై గందరగోళ పరిస్థితి కొనసాగుతోంది. వార్డుల బౌండరీల విషయంలో రెండు మూడుసార్లు మార్పులు చేర్పులు జరిగినట్లు టాక్. కొందరు రాజకీయ నేతల ఒత్తిడితోనే వార్డుల హద్దులను మార్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పాత గ్రేటర్ పరిధిని..విలీన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోకి రాకుండా..బల్దియా అధికారులు జాగ్రత్త పడ్డట్లు కనిపిస్తుంది. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని డివిజన్లను అదే ప్రాంతంలో పునర్విభజన చేశారు. పక్కనే ఉన్న బోడుప్పల్, ఫీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలో గతంలో 58 వార్డులు ఉన్నాయి. కానీ ఇప్పుడు ఫిర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులు..బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో రెండు వార్డులను మాత్రమే ఏర్పాటు చేశారు. అంటే అప్పటికే ఉన్న లోకల్ బాడీల పరిధిలో మాత్రమే ఈ విభజన జరిగింది తప్ప అన్నింటిని ఒక్క దగ్గరకి చేర్చి విభజించలేదన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు ఇప్పటికే ఉన్న ఆరు జోన్ల పరిధిలో ఉన్న వార్డుల సంఖ్య ఎంత పెరిగింది..ఏయే వార్డు రెండు వార్డులుగా విభజన అయిందన్న అంశాలపై క్లారిటీ లేదు. ఏ వార్డులో ఎంత జనాభా ఉంది అన్న అంశంలో స్పష్టత లేకపోవడంతో బీజేపీ డీలిమిటేషన్ను తప్పుబడుతుంది. వార్డుల విభజన మ్యాపులు లేకపోవడంతో తమ అభ్యంతరాలను సూచనలను చెప్పేందుకు ఆస్కారం లేకుండా పోతుందనేది రాజకీయ పార్టీల వాదన. అయితే పొలిటికల్ ప్రెజర్ వల్లే అధికారులు వార్డుల మ్యాప్లు, బార్డర్లలో విషయంలో ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. డీలిమిటేషన్ గందరగోళానికి ప్రభుత్వం ఎలా ఫుల్ స్టాప్ పెడుతుందో చూడాలి మరి.

# ఆ రెండు జైళ్లు వీఐపీలు

**నెల్లూరు,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్లో రాజకీయ పరిణామాలు వేగంగామారు తున్న నేపథ్యంలో,రాష్ట్రం లోని రెండు ప్రధాన కారాగారాలు విజయ వాడ జిల్లా జైలు ,నెల్లూరు సెంట్రల్ జైలు?అనూహ్యంగా ఎక్కువ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించిన కేసులు పెరగడం, వాటిలో రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు రిమాండ్కు వెళ్లడం వల్ల ఈ జైళ్లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఒకప్పటి వరకు సాధారణ నేరస్తులే ఎక్కువగా ఉండే ఈ జైళ్లలో ఇప్పుడు వీఐపీలు, రాజకీయ నాయకుల రాకపోకలు పెరగడంతో వాతావరణం పూర్తిగా మారిపో యింది. ఇటీవలి కాలంలో నెల్లూరు జైలులో మళ్లీ హల్చల్ మొదలైం ది. మాచర్లకు చెందిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరు డు సహా పలువురు రిమాండ్ ఖైదీలుగా అక్కడికి చేరుకోవడం చర్చనీయాం శమైంది. అంతకు ముందు నెల్లూరు సెంట్రల్ జైలు పెద్ద కేసుల కోసం ఎక్కువగా వినియోగించబడేది కాదు. విశాఖపట్నం రాజమండ్రి, కడప జైళ్లలోనే ముఖ్యనిందితులను ఉంచేవారు. కానీ తాజాగా నెల్లూరు, విజయవాడ జైళ్లపైనే అధిక భారం పడుతోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపిన కేసులు?తిరుమల లడ్డూ కల్తీ, ములకలచెరువు నకిలీ మద్యం, లిక్కర్ స్కాం, నెల్లూరులో మహిళా డాన్లపై నమోదు చేసిన కేసులు?అన్నీ ఏదో ఒక విధంగా ఈ రెండు జైళ్లకే చేరుతున్నాయి. ప్రధాన మీడియాతోపాటు సోషల్ మీడియాలో కూడా ఈ కేసులు రోజూ హాట్ టాపిక్ కావడంతో జైళ్ల చుట్టూ రద్దీ పెరుగుతోంది. ప్రతిరోజూ నిందితుల రాకపోకలు, విచారణలకు పంపడాలు, కొత్త ఆరోపణలతో రిమాండ్కు వచ్చే వారు? ఇలా జైళ్లో జరిగిన ప్రతి చిన్న కదలిక కూడా వార్తగా మారుతోంది.నెల్లూరు సెంట్రల్ జైలులో ఇప్పుడు ప్రధాన కేసులకు సంబంధించిన వ్యక్తులే ఎక్కువ. తిరుమల లడ్డూ కేసులో అరెస్టయిన పది మంది అక్కడే రిమాండ్లో ఉన్నారు. మహిళా డాన్గా గుర్తింపు పొందిన అరుణ, సీపీఎం హత్య కేసులో నిందితురాలు కామాక్షి కూడా అక్కడే ఉన్నారు. వైఎస్సార్సీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేష్ , పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి వ్యక్తుల రిమాండ్ కూడా ఇదే జైల్లో కొనసాగింది.ఇక విజయవాడ జిల్లా జైలూ వీఐపీలతో నిండిపోయిన పరిస్థితిలో ఉంది. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి), లిక్కర్ స్కాం ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి , ఎస్పీవై డిస్టిలరీస్కు చెందిన సజ్జల శ్రీధర్ రెడ్డి , సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ వంటి వారు అక్కడే ఉన్నారు. గతంలో చిన్న నేరస్తులు ఎక్కువగా ఉండే ఈ జైలు, ఇప్పుడు భారీ సెక్యూరిటీ అవసరమయ్యే వీఐపీలతో నిండి సిబ్బందికి సవాలుగా మారింది. ఈ పరిస్థితులు చూస్తుంటే, ఏపీలో రాజకీయాలు, పోలీసు కేసులు, జైలు వాతావరణం అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి పోయినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

# అంతరిక్షంలో కమర్షియల్ హొటల్..



**అందులో రెస్టారెంట్లు, జిమ్‌లు, సినిమా హాళ్లు కూడా!**

**రెస్టారెంట్లు, జిమ్‌లు, సినిమా హాళ్లు వంటి విలాసవంతమైన సదుపాయాలు**

**2027 కల్లా అందుబాటులోకి**

న్యూఢిల్లీ: స్పేస్ టూరిజం ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నది. దీనికి మరింత ఊపు తెచ్చేందుకు కాలిఫోర్నియాలోని స్పేస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అద్భుత ప్రణాళిక రచించింది. ప్రపంచంలోనే మొదటిసారిగా అంతరిక్షంలో కమర్షియల్ హొటల్‌ను నిర్మించేందుకు సిద్ధమైంది. రెస్టారెంట్లు, జిమ్‌లు, సినిమా హాళ్లు వంటి విలాస వసతులు ఉండే ఈ హొటల్ నిర్మాణాన్ని వచ్చే ఏడాదే ప్రారంభించనున్నట్టు ప్రకటించింది. 2027కల్లా దీన్ని అందుబాటులోకి తీసుకురానున్నది. ఈ హొటల్‌ను వాయేజర్ స్టేషన్‌గా పిలుస్తున్నారు. ఇది రింగ్ డిజైన్‌లో ఉంటుంది. సుమారు 1,25,000 చదరపు అడుగుల్లో ఒకదానికొకటి కలుపుతూ 24 మాడ్యూల్స్ ఉంటాయి. ఇందులో 280 మంది అతిథులు, 112 మంది సిబ్బంది ఉండొచ్చు. హైఎండ్ రిసార్ట్ తరహాలో ఇందులో వసతులు కల్పిస్తున్నారు.

ఏమేం ఉంటాయ్?: రెస్టారెంట్లు, బార్లు. సినిమా, కాన్సర్ట్ హాళ్లు. జిమ్,రిక్రియేషన్ సెంటర్. ప్రైవేట్ సూట్స్, రెసిడెన్షియల్ విల్లాలు. భూమిని వీక్షించేలా లాంజ్‌లు స్పేస్ ట్రిప్‌కి ఎంత ఖర్చవుతుంది? కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఇక్కడికి పర్యాటకులను పంపవచ్చు. అయితే ఈ హొటల్ ట్రిప్‌కు ఎంత ఖర్చవుతుందన్నది కంపెనీ ఇంకా వెల్లడించలేదు. స్పేస్ టూరిజం ఎంతో ఖర్చుతో కూడుకున్నది. రోదసిలోకి పర్యాటకులను తీసుకెళ్లేందుకు బ్లూ ఆరిజిన్ సంస్థ ఒక్కో పర్యాటకుడి నుంచి 2,00,000–4,50,000 డాలర్లు వసూలు చేస్తున్నది. అంతా సవ్యంగా సాగితే అంతరిక్ష పర్యాటకంలో వాయేజర్ స్టేషన్ ఓ కీలక మైలురాయిగా నిలవనున్నది. ఆస్ట్రోనాట్స్‌కు మాత్రమే కాకుండా సాధారణ పౌరులకు కూడా అంతరిక్షాన్ని ఓ పర్యాటక గమ్యస్థానంగా మార్చే అవకాశం ఉన్నది.

# నెట్టింట 3డీ కార్టూన్ ఫీవర్!

సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తుంటే.. ఒకదాని తర్వాత ఒకటి 3డీ ముఖాలు, క్యారెక్టర్లు కనిపిస్తున్నాయా? పెద్ద తల, చిలిపి కళ్లతో నవ్వుతున్న ఫొటోలు చూడగానే.. కార్టూన్ సినిమా పోస్టర్‌లా అనిపిస్తున్నాయా? అయితే, మీరు ఇప్పటికే మొదలైన కొత్త ట్రెండ్ జోన్‌లో ఉన్నారు! ఎందుకంటే.. ఇప్పుడు అందరూ తమ సెల్ఫీలను సినిమా లుక్‌లోకి మార్చుకుంటున్నారు. ఆ ట్రాన్స్‌ఫర్మేషన్ వెనుక ఉన్న మాయాజాలం.. గూగుల్ జెమినీ నానో బనానా ప్రో! ఇది ఫొటోను సాధారణ ఫిల్టర్‌లా మార్చదు.. పూర్తిగా కొత్తదానిలా క్రియేట్ చేస్తుంది. అందుకే ఫొటోలోని ముఖం, భావం, లైటింగ్ అన్నీ రియలిస్టిక్‌గా కనిస్తాయి. దానికితోడు చిలిపిగా, పిక్సర్ స్టయిల్‌లో ఆకట్టుకుంటాయి. ఇలాంటివే ఇప్పుడు ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌లలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ట్రెండ్‌ని ఇప్పటికే పలువురు ఏఐ క్రియేటర్లు ట్రై చేశారు. సింపుల్‌గా.. '3డీ క్యారికేచర్ లుక్‌లో, పెద్ద తలతో, చిలిపి ముఖ కవళికలతో ఫొటో కావాలి' అని ప్రాంప్ట్ చేస్తే సరిపోతుంది. మీకు కావాల్సిన క్యారెక్టర్ మీ కళ్ల ముందు వాలిపోతుంది. ఇందులో ఆశ్చర్యపడి పోవడానికి ఏం లేదు. జెమినీ మోడల్ తన క్రియేటివ్ జీనియస్ ఎప్రోచ్‌తో ఇదంతా చేస్తున్నది. ఫొటోను ఎక్కడా ఎడిట్ చేయదు.. కొత్తగా ప్రొడ్యూస్ చేసి ఇస్తుంది. మాటలతో, ఎమోషన్‌తో, బ్యాక్‌డ్రాప్‌తో అన్నీ మీరు కోరినట్టుగా ఇచ్చేస్తుంది. ఉదాహరణకు.. 'పారిస్ సన్‌సెట్‌లో నా 3డీ ఫొటో కావాలి' అని చెబితే.. ఆ సన్నివేశం,



ఆ లైటింగ్ అన్నిటినీ ఫొటోలో జొప్పిస్తుంది. ఫొటో డీటెయిల్స్, వెబ్ డేటా అన్నిటినీ కలిపి.. నిజంగా జీవం ఉన్న ఫొటోని సృష్టిస్తుంది. అన్నీ కలిపి నిజంగా మీరే అనిపించేలా, ఫిల్మీ లుక్‌లో మెరిసే క్యారికేచర్‌గా మారిపోతుంది. ఈ ఫీచర్ ప్రత్యేకత ఏమిటంటే.. యూజర్ తన ఇమేజ్ టోన్‌ని మాటలతోనే కంట్రోల్ చేయొచ్చు. కాసిడేంట్‌గా స్మైలింగ్/ డ్రామాటిక్ లైటింగ్ లాంటి పదాలు వాడితే.. అదే మూడ్‌కి తగ్గట్టుగా ఏఐ ఫొటోని తయారు చేస్తుంది. అందుకే ఈ ట్రెండ్ ఇప్పుడు యూత్‌లో బాగా పాపులర్ అయింది. వాళ్లకి ఇది ఫన్, క్రియేటివ్ అవుట్‌లెట్ కూడా. 'నా ఫొటోను కూడా ఇలా మార్చితే ఎలా ఉంటుంది?' అని మీకూ అనిపిస్తున్నదా!? అయితే వెంటనే ట్రై చేసేయండి.

# ఫస్ట్ టూ ట్వల్త్...ఒక్కటేబోర్డు



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ పాఠశాల విద్యలో అతిపెద్ద మార్పులు రానున్నాయి. ఇప్పటిదాకా పదో తరగతి వరకు ఉన్న ఎస్ఎస్‌సీ బోర్డు, ఇంటర్ వరకు ఉన్న ఇంటర్మీడియట్ బోర్డు రెండు కలిసి పోనున్నాయి. ఈ మేరకు 1 నుంచి 12వ తరగతి వరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు ఏర్పాటు చేయనుంది ప్రభుత్వం. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047లో ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న సెకండరీ స్కూల్ సర్టిఫికేట్, ఇంటర్మీడియట్ బోర్డులను ఒకే అధికారంతో భర్తీ చేయడం ద్వారా తెలంగాణ తన పాఠశాల విద్యా వ్యవస్థను పునర్నిర్మించనుంది. కొత్త బోర్డు అన్ని వర్గాల పాఠశాలలకు విద్యా ప్రమాణాలు, నాణ్యతా నిబంధనలు, గుర్తింపును నిర్వహిస్తుందని ప్రభుత్వం తెలిపింది. డ్యూయల్-బోర్డు వ్యవస్థ నుండి వైదొలగాలని కేంద్రం రాష్ట్రాలకు చెబుతోంది.ప్రాథమిక, యూపీఎస్, ఉన్నత పాఠశాలలు వంటి ఒకే ప్రాంతంలో పనిచేసే పాఠశాలలు ఒకే ప్రధానోపాధ్యాయుడి కింద ఒకే సంస్థలో విలీనం అవుతాయి. ఈ ఏకీకృత పాఠశాలలు అన్నమాట ప్రీ-ప్రైమరీ నుండి 10వ తరగతి వరకు తరగతులను అందిస్తాయి. హైస్కూల్‌గా మారుతుంది. విలీనం ముందు విద్యార్థులకు తగిన ప్రత్యామ్నాయాలు అందిస్తారు. దీని ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతుంది. ఒకే ప్రాంతం, ఒకే ప్రదేశంలో ఉన్న వివిధ పాఠశాలలు ఒకే గొడుగు కిందకు వస్తాయి.ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో దశలవారీగా ప్రీ-ప్రై మరీ తరగతులను ప్రవేశపెడుతుంది. సరిపడా ఉపాధ్యాయులను కూడా అందిస్తుంది. కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్, వయస్సుకు తగిన ఏఐ అక్షరాస్యతతో పాటు పాఠశాల స్థాయి నుండి వృత్తి విద్యను ఏకీకృతం చేయాలని రాష్ట్రం యోచిస్తోంది. పరీక్షా వ్యవస్థ, అభ్యాస అంచనా పద్ధతులను కూడా పునఃరూపకల్పన చేస్తారు.విద్యా ప్రమాణాలను నియంత్రించడానికి తెలంగాణ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీ ఏర్పాటు చేస్తారు. విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తిని చూస్తారు. దీని ఆధారంగా అవసరమైన చోట ఉపాధ్యాయులను పోస్ట్ చేస్తారు. జిల్లా, మండల స్థాయి సమీక్షలు ప్రతి సంవత్సరం ఉంటాయి. టెక్నాలజీ ద్వారా ట్రాన్స్‌ఫర్ రిపోర్ట్ తయారు అవుతుంది. నియామకాలు కోర్ సబ్జెక్టులు, ఆర్ట్స్, శారీరక విద్య, కౌన్సెలింగ్ వంటి అనుబంధ రంగాలను కవర్ చేస్తాయి. పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా పీహెచ్‌డీ అర్హత ఉంటే.. వారిని ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ కళాశాలలలో కూడా నియమించవచ్చు.ప్రభుత్వ ఆఎఇ కళాశాలలను కొత్త ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయులు, ఇన్-సర్వీస్ సిబ్బంది కోసం కోర్సులను అందించే విద్యా కేంద్రాలుగా మారుస్తారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నెట్‌వర్క్‌లను ప్రభుత్వం మరింత క్రియాశీలకంగా చేయనుంది. దీనిద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెడుతుంది.

# బీహార్ లో ఎయిడ్స్ కలకలం..!?




పాట్నా:సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం మనదేశంలో హెచ్ఐవి అధికంగా ఉండేది. సురక్షితం కానీ శృంగారంలో పాల్గొనడం వల్ల చాలా మంది హెచ్ఐవి బారిన పడేవారు. ఈ వ్యాధి వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లో ఐక్యరాజ్యసమితి హెచ్ఐవి మీద యుద్ధం ప్రకటించడంతో హెచ్ఐవి తగ్గుముఖం పట్టింది. ఇప్పటికి కూడా ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో హెచ్ఐవి కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఇక మనదేశంలో చూసుకుంటే హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పడుతూనే ఉన్నప్పటికీ.. ఒక రాష్ట్రంలో మాత్రం రికార్డు స్థాయిలో హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి.సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఓ పోస్ట్ ప్రకారం.. మన దేశంలోని బీహార్ రాష్ట్రంలో ఓ జిల్లాలో 7,400 హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి. ఇందులో 400 మంది చిన్నారులు కూడా ఉండడం విశేషం. 7400 హెచ్ఐవి బాధితులలో 3,544 మంది మహిళలు, 2,733 మంది పురుషులు ఉన్నారు. సోషల్ మీడియాలో దీనికి సంబంధించిన పోస్ట్ విపరీతంగా సర్కులేట్ అవుతున్న నేపథ్యంలో రకరకాల చర్చలు మొదలయ్యాయి.. కొందరేమో ఒక మత ఆచారం ప్రకారం బీహార్ రాష్ట్రంలో నుదుటిమీద కత్తితో ఘాటు పెట్టుకుంటారని.. దీనివల్ల హెచ్ఐవి వ్యాప్తి చెంది ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మరికొందరేమో ఈ వీడియో ఉత్తర ప్రదేశ్‌లో తీసిందని.. దానిని అనవసరంగా బీహార్ రాష్ట్రానికి ఆపాదిస్తున్నారని వివరిస్తున్నారు.వాస్తవానికి హెచ్ఐవి వ్యాప్తి అనేది కొంతకాలంగా మన దేశంలో తగ్గుముఖం పట్టింది. ఈ వ్యాధి పై ప్రభుత్వం విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తోంది. మరోవైపు శృంగారం లో పాల్గొనేటప్పుడు చాలామంది రక్షణ విధానాలను పాటిస్తున్నారు. అందువల్ల హెచ్ఐవి వ్యాప్తి చాలావరకు తగ్గిపోయింది. అయితే సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న పోస్ట్ ప్రకారం బీహార్ రాష్ట్రంలో ఈ వ్యాధి తీవ్రంగా ఉందని తెలుస్తోంది. అయితే దీనిపై ఇంతవరకు బీహార్ ప్రభుత్వం గానీ.. అక్కడి అధికారులు గాని ఎటువంటి అఫీషియల్ నోట్ విడుదల చేయలేదు.బీహార్ రాష్ట్రం పరువు తీయడానికే కొంతమంది ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో తమ రాష్ట్రం మీద లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారని.. ఇది సరైన విధానం కాదని చెబుతున్నారు. బీహార్ వెనుకబడిన రాష్ట్రం అయినప్పటికీ.. ఇక్కడి ప్రజలమైన తాము అడ్డగోలు పనులు చేయమని చెప్తున్నారు. ప్రభుత్వం మాకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని.. చివరి కి శృంగారం జరిపే విషయంలో కూడా తమకు ఒక అవగాహన ఉందని అక్కడి ప్రజలు అంటున్నారు.బీహార్ రాష్ట్రం కొన్ని రంగాలలో వెనుకబడిపోయినప్పటికీ మిగతా వాటిల్లో అంత అడ్డగోలుగా లేదని అక్కడి ప్రజలు అంటున్నారు. అడ్డగోలు రోగాలను తెచ్చుకోవడానికి తాము సిద్ధంగా లేమని.. తాము నాగరికులమని.. అనాగరిక జీవితం గడిపే దౌర్భాగ్యం మాకు లేదని అక్కడి ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తమమీద ఆరోపణలు చేసేవారు.. మరొకసారి పునరాలోచన చేసుకోవాలని బీహార్ ప్రజలు సూచిస్తున్నారు.

# ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డు



**ఏలూరు,తెలంగాణ దిశ :**ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రజలకు సులభంగా, పారదర్శకంగా రేషన్ అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అక్రమార్కులకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆగస్టు నుంచి వీటిని పంపిణీ చేస్తోంది ఏపీ. ఇప్పటికే చాలా వరకు పంపిణీ చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో అధికారులకు అప్పగించే బాధ్యతను ఇచ్చింది. అంతేకాదు వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. అయితే చాలా మంది లబ్ధిదారులు ఇంకా వాటిని తీసుకోలేదు. వేలాది కార్డులు పంపిణీ చేయలేదు. 15వ తేదీ తర్వాత వాటిని కమిషనరేట్‌కు పంపనున్నారు.గడువు దగ్గరకు వచ్చినా.. సరే అర్హులైన కొందరు స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకోలేదు. ఇంకా చాలా కార్డులు పంపిణీ కోసం ఎదురుచూస్తున్నాయి. కొందరికి కార్డులు తీసుకోవాలని సమాచారం ఇస్తున్నా స్పందించడం లేదని అధికారులు చెబుతున్నారు. సచివాలయ సిబ్బంది, డీలర్లు వారికి ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసిన కొన్ని ప్రాంతాల్లో కుదరడం లేదు.అయితే ప్రస్తుతం అందుబాటులో లేకుండా ఉన్నవారు స్మార్ట్ రేషన్ కార్డు తీసుకోకపోవడంపై ఆందోళనలో ఉన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గడువు ఈ నెల 15వ తేదీతో ముగుస్తుంది. ఒకవేళ కార్డులు తీసుకోకుంటే రద్దు చేస్తారని చాలా మంది అపోహలో ఉన్నారు. కానీ ప్రభుత్వం ఆ విధంగా చేయదు.సచివాలయాల్లో చిరునామాతోపాటుగా స్మార్ట్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.200 రుసుము చెల్లించాలి. తర్వాత కమిషనరేట్ నుంచి చిరునామాకు రేషన్ కార్డు పంపిస్తారు. ఈ పోస్ యంత్రంలో స్మార్ట్ రేషన్ కార్డులను స్వైప్ చేయగానే.. లబ్ధిదారుల వివరాలు కనెక్ట్ అవుతాయి. బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్, ఐరిస్ స్కాన్ ద్వారా కూడా స్కాన్ చేసి సరకులు అందిస్తారు.

# ట్రాఫిక్ సమస్యలకు చెక్



**తిరుపతి,తెలంగాణ దిశ :** తిరుపతి అభివృద్ధికి తగ్గట్టుగానే ట్రాఫిక్ కూడా భారీగా పెరుగుతోంది. స్థానికంగా విస్తరిస్తున్న నగరం, వివిధ ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వస్తున్న భక్తుల వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఇబ్బంది పెడుతోంది. అందుకే ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి సిద్ధమవుతోంది తుడా. దీనికి సంబం ధించిన ప్రక్రియను కూడా ప్రారంభించింది.

తిరుపతి అర్బన్ డెవల ప్‌మెంట్ ఛైర్మన్ దివాకర్ రెడ్డి అధికారులతో కలిసి తిరుపతిలో పర్యటించారు. ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదించిన ప్రాంతాల్లో తిరిగి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు.

తిరుపతి గ్రామీణ, చంద్రగిరి,రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట మండలాల్లో ప్రాంతాలను ఆయన చెక్ చేశారు. దాదాపు90కిలోమీటర్ల మేర ఈ ఔటర్ రింగ్ రోడ్డును ప్రారంభించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రాంతాల్లో సర్వే కూడా ప్రారంభించారు. 2014లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వైకుంఠ మాల పేరుతో ఈ ఔటర్ రింగ్‌రోడ్డును ప్రతిపాదించారు. అప్పట్లో ఇది ప్రతిపాదన దశలోనే ఆగిపోయింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దీనిని పక్కన పెట్టేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తిరుపతిపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరంరూపు రేఖలు మార్చేయాలని చూస్తోంది. అందుకే రోడ్ల అభివృద్ధితోపాటు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంది. ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న తిరుపతికి భక్తులతోపాటు పర్యాటకులు భారీగా తరలి వస్తుంటారు. వచ్చిన వాళ్లకు ఇబ్బంది లేకుండా ఉండేలా ట్రాఫిక్‌లో సమయం వృథా కాకుండా ఔటర్ రింగ్ రోడ్డు ప్ర తిపాదన మళ్లీ తెరపైకి తెచ్చింది. ఇది పూర్తి అయితే తిరుపతికి కొత్త కళ వస్తుందని అంటున్నారు. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు సిద్ధం చేస్తారు. టెండర్లు పిలవనున్నారు.

# సిరిసిల్లకు రామంటున్న కలెక్టర్‌లు..!?

**సిరిసిల్ల,తెలంగాణ దిశ :** సిరిసిల్ల కలెక్టర్. ఈ పదం వినగానే టక్కున గుర్తుకొచ్చేది కాంట్రవర్సీ ఐఏఎస్ సందీప్ కుమార్ ఝా. ఆయన ఉన్నన్ని రోజుల్లో ఏదోఒక రచ్చతో నిత్యం వార్తల్లో నిలిచారు. కట్ చేస్తే ఆయన ట్రాన్స్‌ఫర్ అయిపోయారు. ఆ తర్వాత సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా వెళ్లాలంటేనే ఐఏఎస్ అధికారులు వెనకడుగువేస్తున్నారట. ఇక్కడ విపరీతమైన రాజకీయ ఒత్తిళ్లు, కోర్టు నోటీసులు అంటూ చిక్కులు ఫేస్ చేయాల్సి వస్తుందని జంకుతున్నారట.ప్రాధాన్యం లేని పోస్ట్ అయినా ఫర్వాలేదు కానీ.. సిరిసిల్ల కలెక్టర్‌గా మాత్రం పనిచేయలేమని గుసగుసలు పెట్టుకు ంటున్నారట ఐఏఎస్ అధికారులు. జిల్లా కేంద్రంగా ఉన్న సిరిసిల్ల నియోజకవర్గానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా కేకే మహేందర్‌రెడ్డి ఉండగా..పక్కనే ఉన్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అటు కేకే మహేందర్‌రెడ్డి, ఇటు ఆది శ్రీనివాస్ తమ మాట నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారట. ఈ క్రమంలో గత కలెక్టర్ ఆ ఇద్దరి నేతల మధ్య నలిగిపోయారన్న టాక్ ఉంది.సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సందీప్ కుమార్ ఝా..కాంట్రవర్సీ ఆఫీసర్‌గా వార్తల్లో ఎక్కడానికి లోకల్ పాలిటిక్సే కారణమట. ముందుగా కేకే మహేందర్‌రెడ్డి చెప్పినట్లుగా పనిచేసి సందీప్‌కుమార్ ఝా బీఆర్ఎస్‌కు టార్గెట్ అయ్యారట. లాస్ట్‌కు కేటీఆర్ ఫొటోతో పెట్టుకున్న టీ స్టాల్‌ను తీయించి విమర్శల పాలయ్యారు సందీప్‌కుమార్ ఝా. దీంతో ఓ దశలో కేటీఆర్.. ఆయన కలెక్టర్ కాదు, కాంగ్రెస్ కార్యకర్త అని..కాంగ్రెస్ కండువా వేసుకుని కుర్చీలో కూర్చోండని విమర్శించారు.ఆ తర్వాత అధికార పార్టీవిప్ ఆది శ్రీనివాస్‌కు ప్రోటోకాల్ పాటించకుండా..

చివరకు కేకే మహేందర్, ఆది శ్రీనివాస్ ఎవరి మాట లెక్క చేయకుండా పనిచేసుకుం టూ వెళ్లిపోయారట. దీంతో ఆయనను సిరిసిల్ల నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారన్న ప్రచారం ఉంది. అందుకే ఇప్పుడు సిరిసిల్ల కలెక్టర్‌గా ఎవరు వెళ్లాలన్నా..ఇద్దరు అధికార పార్టీ నేతలు..ప్రధాన ప్రతిపక్ష పార్టీ కీలక నేత మధ్య నలిగిపోవాల్సి వస్తుందని టెన్షన్ పడుతున్నారట. పైగా కోర్టు నోటీసులు..భూ పరిహారాలు అంటూ తలనొప్పులు ఉంటాయని సిరిసిల్ల కలెక్టర్‌గా పోస్టింగ్ అంటేనే వెనకడుగు వేస్తున్నారట.

సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన హరిత నెల రోజుల్లోపే దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లారు. జిల్లా తొలి మహిళా కలెక్టర్‌గా హరిత బాధ్యతలు స్వీకరించగా..అక్టోబరు 22న లాంగ్‌లీవ్‌పై వెళ్లారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా విధుల్లో చేరిన గరీమా అగర్వాల్ ఇంచార్జ్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే కలెక్టర్‌గా వచ్చి చార్జ్ తీసుకున్న నెల రోజుల వ్యవధిలోనే హరిత లీవ్‌లో వెళ్లడంపై రకరకాల చర్చ జరుగుతోంది. పేరుకు ఛైల్డ్‌కేర్ లీవ్‌పై వెళ్లినా..అసలు విషయం మాత్రం వేరే ఉందని అధికారికవర్గాలు అంటున్నాయి.

ఛార్జ్ తీసుకున్న రోజుల వ్యవధిలోనే హైకోర్టు నుంచి పిలుపు రావడంతో బాగా ఆమె ఇబ్బందికరంగా ఫీల్ అయ్యారట. అటు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి ప్రెజర్‌తో ఏంచేయాలో తెలియక లీవ్‌లో వెళ్లిపోయారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా స్పెషల్ సెక్రటరీ క్యాడర్‌లో ఉన్న తనను తిరిగి జిల్లా కలెక్టర్‌గా పంపించడంపై కూడా ఐఏఎస్ హరిత అసంతృప్తిగా ఉండటం కూడా ఓ కారణమంటున్నారు. వాస్తవానికి లీవ్‌లో ఉన్న కలెక్టర్ హరిత ఈ నెల 24న రీజాయిన్ అవ్వాల్సి ఉంది.

కానీ మరోసారి సెలవు పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవడంతో మరో 20 రోజులు ఎక్స్‌టెండ్ అయింది. ఇంచార్జ్ కలెక్టర్‌గా విధుల్లో ఉంటారు గరిమా అగర్వాల్. పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఐఏఎస్‌ల బదిలీలు జరిగే అవకాశాలు లేకపోవడంతో సిరిసిల్ల కలెక్టర్ సెలవుల తర్వాత విధుల్లోకి వస్తారా.?

లేక మరోసారి లీవ్ పొడిగింపు కోరతారా అనేది ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ హరిత సిరిసిల్ల కలెక్టర్‌గా కొనసాగడానికి ఆసక్తి చూపకపోతే.. ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌గా ఉన్న గరిమా అగర్వాల్‌కే పూర్తిస్థాయి బాధ్యతలు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది.

# కన్నడ చిత్రసీమలోకి మీనాక్షి చౌదరి ఎంట్రీ...?



టాలీవుడ్‌లో తక్కువ కాలంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మీనాక్షి చౌదరి, కన్నడ చిత్రసీమలోకి అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రక్షిత్ శెట్టి నటించిన సూపర్ హిట్ చిత్రం '777 చార్లీ' సీక్వెల్‌లో ఆమెను హీరోయిన్‌గా ఎంపిక చేశారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం మీనాక్షి నాగచైతన్యతో 'వృషకర్మ'తో పాటు మరో రెండు చిత్రాల్లో నటిస్తోంది. తన పట్టుదలతో, సరైన అవకాశాలను అందిపుచ్చుకుంటూ మీనాక్షి రాబోయే రోజుల్లో ఇతర ఇండస్ట్రీల్లోనూ తన సత్తా చాటుతుందని అభిమానులు నమ్ముతున్నారు.ఇటీవల కాలంలో తెలుగులో మీనాక్షి వరుస హిట్లతో దూసుకుపోతోంది. ముఖ్యంగా 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్', ' సంక్రాంతికి వస్తున్నాం ' వంటి చిత్రాలు ఆమె ఖాతాలో భారీ విజయాలుగా నిలిచాయి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

ప్రస్తుతం మీనాక్షి నాగచైతన్యతో 'వృషకర్మ'తో పాటు మరో రెండు చిత్రాల్లో నటిస్తోంది. తన పట్టుదలతో, సరైన అవకాశాలను అందిపుచ్చుకుంటూ మీనాక్షి రాబోయే రోజుల్లో ఇతర ఇండస్ట్రీల్లోనూ తన సత్తా చాటుతుందని అభిమానులు నమ్ముతున్నారు.'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో మీనాక్షి క్రేజ్ నెక్స్ట్ లెవల్‌కు వెళ్లిందని చెప్పొచ్చు.

# మా డబ్బులతో ట్రిప్పులకు వెళ్తే మీకేంటి..



టాలీవుడ్ సీనియర్ నటి సురేఖావాణి గారాల పట్టి సుప్రిత, వెండితెరపైకి అడుగుపెట్టక ముందే సోషల్ మీడియాలో స్టార్‌గా ఎదిగింది. తన గ్లామరస్ ఫొటోలు, స్టైలిష్ వీడియోలతో నిత్యం నెటిజన్లను ఆకట్టుకునే ఈ భామ, త్వరలోనే హీరోయిన్‌గా ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతోంది. అయితే, ఒకవైపు అభిమానం వెల్లువెత్తుతున్నా, మరోవైపు ఆమెపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా అదే స్థాయిలో జరుగుతోంది. ముఖ్యంగా ఆమె ధరించే దుస్తులు, తల్లితో కలిసి వెళ్లే వెకేషన్స్‌పై కొందరు నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా.. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుప్రిత, తనపై వస్తున్న ఈ విమర్శలపై అత్యంత ఘాటుగా స్పందించింది. ట్రోలర్లకు గట్టి కౌంటర్ ఇస్తూ తనలోని ఆవేదనను బయటపెట్టింది. "నేను నా కష్టార్జితంతో సంపాదించిన డబ్బులతో మా అమ్మను వెకేషన్స్‌కు తీసుకెళ్తున్నాను. నా తల్లిని సంతోషంగా ఉంచడానికి నేను ప్రయత్నిస్తుంటే, కొందరు ఎందుకు అంత కుళ్లు చూపిస్తున్నారు అర్థం కావడం లేదు. మేము ట్రిప్పులకు వెళ్తే ట్రోల్ చేసే వారికి అసలు సమస్య ఏంటో తెలియట్లేదు. డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయని అడుగుతారు. నేను ఐటీ రిటర్న్ కూడా వేస్తాను. మేము వెళ్లి లక్షలు లక్షలు ఖర్చుపెట్టము. సంపాదించిన దాంట్లోనే కొంత వెకేషన్లకు ఖర్చుపెడతాం. చాలామంది ట్రిప్పులకు వెళ్తారు కానీ మా మీదనే అందరి ఫోకస్ ఉంటుంది. అలాంటి కామెంట్లు చూసి చాలా ఏడ్చాను.

కాళీగా కూర్చొని కామెంట్లు చేసేవాళ్లకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను పని చేసుకోవాలి కాబట్టి పట్టించుకోను" అంటూ ఫైర్ అయింది. తమ వ్యక్తిగత జీవితంపై అనవసరంగా కామెంట్స్ చేసే వారికి ఇకపై ఉపేక్షించేది లేదని సుప్రిత స్పష్టం చేసింది. ఒక ఆడపిల్ల తన తల్లిని విదేశాలకు తీసుకెళ్లి సరదాగా గడపడం తప్పా అని ఆమె నిలదీసింది. ప్రస్తుతం సుప్రిత చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# ఫైనల్‌గా సెట్స్ మీదకు హనుమాన్ - 2



'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోతున్న మరో పవర్‌ఫుల్ ప్రాజెక్ట్ 'హనుమాన్ 2'. ఈ సినిమాపై ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. ప్రేక్షకులు అండ్ సినీ లవర్స్‌లో హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. అలాగే హనుమంతుడిగా రిషబ్ శెట్టి ఫస్ట్ లుక్ పోస్టర్‌కు కూడా నెట్టింట్ సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ మధ్య కాలంలో హనుమాన్ 2 నుంచి ఒక్క అప్డేట్ కూడా రాకపోవడంతో అసలు ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్న క్రమంలోనే తాజాగా అదిరిపోయే బజ్ నెట్టింట సందడి చేస్తుంది. ఈ సినిమాపై ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. ప్రేక్షకులు అండ్ సినీ లవర్స్‌లో హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. అలాగే హనుమంతుడిగా రిషబ్ శెట్టి ఫస్ట్ లుక్ పోస్టర్‌కు కూడా నెట్టింట్ సూపర్ రెస్పాన్స్ వచ్చింది.చాలా గ్యాప్ తర్వాత ప్రశాంత్ వర్మ 'హనుమాన్2' సినిమాను లాక్ చేసినట్లు తెలుస్తుంది. మార్చి నుండి షూటింగ్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తుండగా.. వచ్చే ఏడాది గ్రాండ్ పాన్-ఇండియా విడుదలకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

## స్వయంభు నుంచి పోస్టర్ రిలీజ్..

# అదిరిపోయిన్ యాక్షన్ లుక్‌లో నిఖిల్



పాన్-ఇండియా బ్లాక్‌బస్టర్ కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన నిఖిల్.. ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం 'స్వయంభు'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్‌కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ బిగ్ అప్డేట్ ఇచ్చారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న స్వయంభు టీజర్ ఫిబ్రవరి 11న రిలీజ్ కానున్న అప్డేట్ ఇచ్చారు. టీజర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో నిఖిల్ యాక్షన్ లుక్ అదిరిపోయింది. ఇప్పటివరకు రిలీజ్ చేసిన ప్రమోషన్ కంటెంట్ అద్భుతమైన రెస్పాన్స్‌తో సినిమా మీద భారీ అంచనాలను పెంచింది. స్వయంభు నిఖిల్ కెరియర్‌లో హైయెస్ట్ బడ్జెట్ సినిమా. కార్తికేయ 2 తర్వాత పాన్ ఇండియా స్థాయిలో హ్యూజ్ బజ్ వున్న సినిమా కావడంతో ఈ మూవీ ప్రేక్షకుల్లో భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. కాగా.. స్వయంభు ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# దుల్కర్ చిత్రంపై ఇంట్రెస్టింగ్ అప్డేట్



వరుస బ్లాక్‌బస్టర్‌లు, పాన్-ఇండియా స్టార్‌డమ్‌తో దూసుకుపోతున్న వెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్.. ప్రజెంట్ మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ 'ఆకాశంలో ఒక తార'తో అలరించబోతున్నారు.విలక్షణ కథలతో ఆకట్టుకునే పవన్ సాదినేని ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో.. సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు. దుల్కర్ సరసన కొత్త హీరోయిన్ సాత్విక వీరవల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా సినిమాపై అంచనాల ను పెంచాయి. ఈ క్రమంలోనే తాజాగా మూవీ షూటింగ్ అప్డేట్ పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా క్లైమాక్స్ షూటింగు రేపటి నుంచి రాజమండ్రిలో ప్రారంభం కానుంది. హీరో హీరోయిన్‌పై ఈ షూట్ చేయబోతున్నట్లు తెలిపారు మేకర్స్. డైరెక్టర్ పవన్ సాదినేని ఈ సినిమా కోసం అద్భుతమైన స్క్రిప్ట్‌ని రెడీ చేశారు. బలమైన కథ , పర్ఫార్మెన్స్‌లు ఉన్న క్రేజీ ప్రాజెక్టులో శృతి హాసన్ కీలక పాత్ర చేస్తున్నారు. ఈ చిత్రం 2026 వేసవిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషలలో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# బెంగళూరులో మండీని ప్రారంభించిన సినీ నటుడు..



సినీ నటుడు, జిస్మత్ మండీ అధినేత ధర్మ మహేష్.. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇప్పుడు బెంగళూరులోని మారతహళ్లిలో తమ కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించారు. భోజనం ప్రియులకు ప్రీమియం ఫుడ్ అందిస్తూ చాలా వేగంగా ఎదుగుతున్న జిస్మత్ బిర్యానీ తన కొత్త ఔట్ లెట్‌ను ఘనంగా ప్రారంభించింది.

అత్యంత నాణ్యతతో కూడిన నోరూరించే వంటకాలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సినీ నటుడు ధర్మ మహేష్ మాట్లాడుతూ..."జిస్మత్ అనే పేరు నా కుమారుడు పేరులోని భావాన్ని ప్రతిబింబిస్తుంది.

ఇది నా జీవితంలోనే కాకుండా బ్రాండ్ ప్రయాణంలోనూ ఒక కొత్త అధ్యయనానికి ఆరంభంగా భావిస్తాను. జిస్మత్ లెగసి.. జగద్వాజ.. ఈ ప్రయాణం ఇంకా కొనసాగుతూనే ఉంటుంది.

# ట్రైలర్‌తోనే సినిమా చూడాలనే ఇంట్రెస్ట్ వస్తుంది..



శివ కంఠంనేని, ధన్య బాలకృష్ణ జంటగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'అమరావతికి ఆహ్వానం'. డైరెక్టర్ జీవీకే ఈ మూవీని తెరకెక్కించారు. లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు నిర్మించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.దీంతో తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ నటులు, నిర్మాత మురళి మోహన్, యంగ్ హీరో అశ్విన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. 'తెలుగు సినిమా ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. మనం ఆస్కార్ రేంజ్ సినిమాలు చేస్తున్నాం.

అయితే అలాంటి భారీ చిత్రాలతో పాటు చిన్న సినిమాలు కూడా పరిశ్రమకు అవసరం. మా మిత్రులు శివ కంఠంనేని, వెంకటేశ్వరరావు నిర్మించిన 'అమరావతికి ఆహ్వానం' సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. హీరో అశ్విన్ బాబు మాట్లాడుతూ.. 'అమరావతికి ఆహ్వానం సినిమా ట్రైలర్ చాలా బాగుంది. ట్రైలర్ తోనే సినిమా చూడాలనే ఆసక్తిని డైరెక్టర్ క్రియేట్ చేశారు. ముగ్గురు హీరోయిన్స్‌తో ఇలాంటి మూవీ చేయడం సులువైన పని కాదు. మేము రాజు గారి గది సినిమా చేసినప్పుడు ఇలాంటి చిన్న బడ్జెట్ తోనే చేశాం. ఆ మూవీని మీరంతా ఆదరించారు. ఈ చిత్రానికి కూడా అలాంటి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాం' అని తెలిపారు.

# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్?



బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. చిత్రాంగద సింగ్ కథానాయిక. ఈ సినిమాకి అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర టీజర్, మాతృభూమి గీతానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమాని చిత్రబృందం ఏప్రిల్‌లో అనుకున్న తేదీకి ప్రేక్షకుల ముందుకు తీసుకురాలేకపోతున్నట్లు తెలుస్తోంది. "బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' చిత్రం వాయిదా పడింది. ఈ సినిమాని సల్మాన్, నిర్మాతలు కలిసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 14న విడుదల చేయాలనుకుంటున్నారు. దర్శకుడళి? అపూర్వ కొన్ని సన్నివేశాలను రీ షూట్ చేయాల్సి రావడం, కథలో మార్పులు చేయడం, అంతేకాదు నిబంధనల ప్రకారం ఈ చిత్రాన్ని రక్షణ మంత్రిత్వ శాఖకు చూపించాలి. ఈ ప్రక్రియకు కూడా కొంత సమయం పట్టేలా ఉంది.

ఈ కారణాల వల్ల ఏప్రిల్‌లో విడుదల కావాల్సిన ఈ చిత్రం వాయిదా పడనుంది" అని బాలీవుడ్ వర్గాలు చెప్పినట్టు సమాచారం.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215